# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం17, మార్చి, 2023 | 16 పేజీలు


## మోడల్ వైకుంఠధామం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయండి


క్షేత్ర స్థాయిలో పర్యటించిన జిల్లాల కలెక్టర్లు

16లో..

## హన్మకొండలో ఇంటర్ విద్యార్థిని
# ఆత్మహత్య



విద్యార్థి ఆత్మహత్యపై పలు అనుమానాలు

ఆత్మహత్యకు యాజమాన్య వేదింపులే కారణమా?

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

కాలేజి ఫర్నీచర్ దగ్ధం

సువిద్య కాలేజిలో తీవ్ర ఉద్రిక్తత

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు



2 లో..

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** హన్మకొండ నక్కలగుట్టలోని సువిద్య జూనియర్ కళాశాలలో బుధవారం రాత్రి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మురారిశెట్టి నాగజ్యోతి బుధవారం జరిగిన ఇంటర్ మొదటి పరీక్షకు హాజరై కళాశాల హాస్టల్‌లో తన రూమ్‌లో ఉరివేసుకోగా అది గమనించిన సహచర విద్యార్థులు, మిత్రులు గమనించి కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇవ్వగా వెంటనే యాజమాన్యం చేరుకొని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేశారు.

## అడవులు నరికివేస్తే ...
# అడ్డెవరూ!



2 లో..

### కంచె చేను మేసిన చందంగా అధికారుల వ్యవహారం

### పట్టించుకోని ఇంచార్జ్ డీఎఫ్‌వో ?

### ఫారెస్టు అధికారులే పట్టించుకోని వైనం

**తాడ్వాయి, ప్రభాతవార్త :** అందరికి దోహదపడే అడవులు నరికివేస్తే అడ్డు ఎవరూ ..? అనే చందంగా అటవీ శాఖ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని తాడ్వాయి మండల వ్యాప్తంగా ఈ వ్యవహారం నడుస్తుంది. తాజాగా బీరెల్లి బీట్‌లోని గొల్లకామారం సమీపంలో పాండవుల గుట్ట కింద భారీగానే అడవి నరికివేతకు గురైంది. అడవులు తరిగి పోతున్నాయని, హరితహారం పథకాన్ని ప్రవేశపెట్టి నరికివేతకు గురైన ప్రదేశాలలో మొక్కలు నాటాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించింది. ఆ పథకాన్ని అమలు చేయకుండా అధికారులే తూట్లు పొడుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# నకిలీ నక్సల్స్ అరెస్ట్


రూ.1.20 లక్షలు స్వాధీనం

2లో..

**బయ్యారం, ప్రభాతవార్త:** నలుగురు నకిలీ నక్సలైట్లను బయ్యారం పోలీసులు పట్టుకొని వారినుండి రూ.1.20 లక్షలను స్వాదీనపర్చుకున్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి రమణరావు మాట్లాడుతూ గతంలో ప్రజాప్రతిఘటనలో పనిచేసిన ఈ మాజీనక్సలైట్లు జిల్లా కారేపల్లిమండలం సీతారాంపురంకు చెందిన ఉప్పునూతల ముత్తయ్య, బయ్యారానికి చెందిన పసుల లింగయ్య, నిమ్మల లింగయ్య, ఖమ్మంలోని బల్లేపల్లి బిసికాలనీకి చెందిన బత్తుల రామక్రిష్ణ లు నక్సల్స్ పేరుతో వ్యాపారులను బెదిరిస్తూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై
## రైతులకు అవగాహన కల్పించాలి



16లో..

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఆయిల్‌ఫామ్ పంటలు సాగు చేసి రైతులు లాభాలు ఆర్జించాలని జిల్లా కలెక్టర్ గురువారం తరిగొప్పుల మండలకేంద్రంలో అన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుచేసిన రైతు మధుసూదన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు.

## వైన్స్ షాపుల్లో
# రశీదు ఎక్కడా!

### జిల్లామొత్తం ఇదే తతంగం చోద్యం చూస్తున్న అధికారులు



2 లో..

**మహబూబాబాద్,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో వైన్స్ షాపులన్ని నిబందనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తున్నా సంబందిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని మందుబాబులు వాపోతున్నారు.

# హన్మకొండలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



(మొదటి పేజీ తరువాయి..)

మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం నాగజ్యోతి మృతిచెందింది. ఇట్టి సంఘటన హన్మకొండ నగరంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామానికి చెందిన నాగజ్యోతి ఆత్మహత్య పాల్పడిన సంఘటనపై పలు అనుమానాలు నాగజ్యోతి బంధువులు, తల్లిదండ్రులు పలు విద్యార్థి సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ నాగజ్యోతి ఆత్మహత్యకు సువిద్య కళాశాల యాజమాన్య వేదింపులే కారణమని సువిద్య కళాశాల ముందు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం కళాశాల ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. కోపోద్రిక్తులైన విద్యార్థి సంఘాల నాయకులు, నాగజ్యోతి బంధువులు కళాశాలలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఇంతలోనే పోలీసులు రంగ ప్రవేశం చేసి సమస్యను సర్దుమనిగేలా భారీ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి విద్యార్థి సంఘాల నేతలను సముదాయించారు. కాగా సువిద్య కళాశాల యాజమాన్య నిర్లక్ష్యమే నాగజ్యోతి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలని, కళాశాల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాలను వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. కాగా నాగజ్యోతి తల్లిదండ్రులు, బంధువులు నాగజ్యోతి మృతి పట్ల విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కాగా హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో కళాశాల యాజమాన్యం పాత్ర ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కాగా తమ కూతురు పై చదువులు చదివి మంచి ఉద్యోగం ఏస్తుందని భావించి కళాశాలకు పంపిస్తే శవమై వచ్చిందని నాగజ్యోతి తల్లిదండ్రులు బోరున విలపించారు. కళాశాల యాజమాన్య వేదింపులా... మరిలేక సిబ్బంది వేదింపులా.. ? మరైమైనా ఇతర కారణాలు ఉన్నాయా..? కోనంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ధర్నా నిరసన చేసే క్రమంలో పాఠశాల యాజమాన్యం కానీ, ప్రిన్సిపాల్ కానీ స్పందించకపోవడంతో పలు విద్యార్థి సంఘాలు యజమాన్య నిర్లక్ష్యం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

### కుదిరిన రాజీ... మృతురాలి కుటుంబానికి పదిలక్షల నష్టపరిహారం...?



విద్యార్థి సంఘాల, మృతురాలి బంధువుల ఆందోళనతో దిగివచ్చిన కళాశాల యాజమాన్యం మృతురాలి నాగజ్యోతి కుటుంబీకుల బంధువుల మధ్య పాలకుర్తి నియోజకవర్గ అధికార పార్టీ



నేతలు కొందరు గురువారం సాయంత్రం రాజీ కుదిర్చినట్లు తెలిసింది. మృతురాలి నాగజ్యోతి కుటుంబానికి నష్టపరిహారం క్రింద సువిద్య కళాశాల యాజమాన్యం పదిలక్షల రూపాయలు నష్టపరిహారాన్ని కళాశాల యాజమాన్యం చెల్లించే విధంగా పెద్ద మనుషులు తీర్మాణించడంతో గొడవ సర్దుమనిగింది. కాగా గురువారం సాయంత్రం రాజీ కుదురడంతో మృతురాలి నాగజ్యోతి స్వస్థలమైన కొడకొండ్ల మండలం ఎడునూతల గ్రామానికి మృతుదేహాన్ని తరళించారు.

# వైన్స్ షాపుల్లో రశీదు ఎక్కడా!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి మద్యం దుకాణదారుడు మద్యం విక్రయించిన వెంటనే కంప్యూటర్ రశీదు ఇవ్వాలని నిబందన ఉనప్పటికి నిబందనలు వైన్‌షాపు యజమానులు తుంగలోతొక్కుతున్నారు. మందుబాబులు మద్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం రశీదు అడిగితే ఇప్పటి వరకు ఎవరికి ఇవ్వలేదు అలాంటి నిబందనలు ఏమి లేవు అని అంటున్నారు. ఏ వైన్‌షాపులో చూసిన కొన్ని రకాల బ్రాండ్‌లు మాత్రమే ఉంటున్నాయి దీంతో మందుబాబులు చేసేదేమి లేక ఉన్న బ్రాండ్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఎందుకు అన్నిరకాల బ్రాండ్‌లు ఉండడం లేదని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిబందనల ప్రకారం ఉదయం 10గంటల నుండి రాత్రి 11గంటల వరకు ఉండాల్సిన వైన్స్, బార్ షాపులు నిబందనలు అతిక్రమించి కొన్ని మద్యం షాపులు రాత్రి 12గంటల వరకు కూడా తెరిచి ఉంటున్నాయి. ఉదయం 4గంటలకు వెళ్లిన షాపు ముందు తాళం వెసి ఉంటుందని కాని వెనుక మాత్రం దుకాణం సాగుతుందని వైన్‌షాప్ ప్రక్కన ఉన్న ఇంటి యజమానులు వాపోతున్నారు. దీని వెనుక ఎక్సైజ్, రాజకీయ అండదండలు ఉండోచ్చని పలువురు చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరణ: మద్యం,బార్ దుకాణదారులు మద్యం విక్రయించిన ప్రతి ఒక్కరికి కంప్యూటర్ రశీదు ఇవ్వాలని సూపరింటెండెంట్ కిరణ్‌నాయక్ తెలిపారు. నిబందనలు అతిక్రమించినట్లు మా దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# నకిలీ నక్సల్స్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

పాత ఇనుపసామాన్ల వ్యాపారి కొల్లి యాదగిరి రెడ్డి బయ్యారం మండంలోని కొత్తపేట సమీపంలో ఉన్న తన వ్యవసాయ బావివద్దకు వచ్చిపోతుండం గమనించిన ఈ నకిలీనక్సలైట్లు 2002 డిసెంబరు 20వతేదీన కొత్తగూడెంకు చెందిన కొల్లి యాదగిరి రెడ్డిని కిడ్నాపు చేసి నక్కలగుట్టవైపుగా తీసుకుని పోయి తాము మావోయిస్టులమని చెప్పి 20లక్షలు డిమాండ్ చెయ్యడంతో పాటు భయభ్రాంతులకు గురిచెయ్యడం నకిలీ తుపాకులనుచూపి బెదిరించడంతో లక్షా 25వేలు ఇచ్చాడు, గురువారం బయ్యారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇల్లందునుండి మహబూబాబాద్‌కు ఈ నలుగురు ద్విచక్రవాహనంలో వెళ్లుతుండగా వాహనాలను అపాలని అనటంతోనే పారిపోతుండగా పట్టుకుని విచారించగా నకిలీలబాగోతం బైటకు వచ్చింది. వీరివద్దనుండి ఎయిర్ పిస్టోల్, 4సెల్‌పోన్లు, 2ద్విచక్ర వాహనాలు, లక్షా20వేలరూపాయల స్వాదీనం చేసుకున్నారు ఈ నకిలీనక్సలైట్లను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిఎస్పి అభినందించడంతో పాటు రివార్డులను అందచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గార్లబయ్యారం సిఐ బాలాజి, ఎస్ఐ రమాదేవి, టాస్క్‌పోర్స్ ఎస్ఐ రామారావు. సిసిపోలీసులు ఇంటిలిజెన్సీసిబ్బంది హోంగార్డు మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడవులు నరికివేస్తే ... అడ్డెవరూ ..?

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకు ఉదాహరణ కంచె చేను మేసిన చందంగా ఫారెస్టు అధికారులు వ్యవహారం నడుస్తుంది. బీరెల్లి సమీపంలోని అడవుల నరికివేతే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చును. ఎల్లవేళలా కంటికి రెప్ప వలెనే కాపాడాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉండగా ఈ బీట్‌లోని సెక్షన్ అధికారి, బీట్ అధికారి చెప్పపెట్టకుండా పట్టణానికి వెళ్ళిపోయారు. ఈ వ్యవహారమంతా ఆ నోటా .. ఈ నోటా వార్త దినపత్రిక ద్వారా శీర్షిక వెలువడింది. దీంతో అటవీ శాఖ రేంజర్ సత్తయ్య తన సిబ్బందిని వెంటబెట్టుకుని అడవిని నరికిన ప్రదేశాన్ని సందర్శించారు. అది వారం రోజుల తరువాత జరిగిన సంఘటన. ఇదిలా ఉండగా నరికిన ఉదాంతంపై రేంజర్ ఆరా తీసారు. ఇందుకు బాధ్యులైన ముగ్గురు వ్యక్తులను కలుసుకుని అడవిని నరికివేశారని, ఇది తప్పు కాదా అని మందలించారు. అందుకు జవాబు ఇస్తూ తామే అడవిని నరికేశామని, ఇప్పుడు చేసేదేమిటని, ఏం చేస్తారో చేసుకోండని, మాకు అడ్డు ఎవరిని అడ్డం తిరిగారు. నీళ్ళు నమిలిన అడవి శాఖ అధికారులు వెనుతిరిగి వచ్చినట్లు తెలిసింది. జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన భూపాలపల్లి డీఎఫ్‌వో అడవిని నరికిన ఉదాంతం వెలుగులోకి వచ్చినప్పటికి పట్టించుకోకపోవడం ఏమిటని గిరిజన సంఘాల నాయకులు, పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. చెట్లు నరికి భారీ ఎత్తున భూకబ్జాకు పాల్పడినప్పటికి దిక్కు లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. రేంజర్ వచ్చి చూసినప్పటికి వెళ్ళిపోయారట అని .. అంతే సంగతులా అనే చందంగా మారిందంటున్నారు. ఫారెస్టు అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. కానీ బీరెల్లి బీట్‌లో పనిచేస్తున్న సెక్షన్ అధికారి, బీట్ అధికారి అడవిని నరికిన వ్యవహారాన్ని తమకెందుకులే అనే చందంగా వ్యవహరిస్తున్నారు. తప్పించుకు పోయిన ఇద్దరిపై చర్యలేమి తీసుకోకపోవడం గర్వకారణంగా ఉందంటున్నారు. ఏది ఏమైనప్పటికి కొత్తగా వచ్చిన డీఎఫ్‌వో అధికారి ఇప్పటికైనా అడవిని నరికిన ఉదాంతంపై చర్యలు చేపట్టి ఆ ముగ్గురు దుండగులను అదుపులోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన ఇద్దరు అధికారులపై అడవీ శాఖ పరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు

**పినపాక ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అమరారం గ్రామపంచాయతీలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద పలు సిసిరోడ్‌లు మంజూరు కాగా స్థానిక సర్పంచ్ మోగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ కాయం శేఖర్ రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారవు మండలంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు రహదారుల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రహదారులు వెయిస్తున్నారని అన్నారు. మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక దృష్టి సారించి రహదారులను మంజూరు చేయించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రవివర్మ, ఆత్మకమిటీ చైర్మన్ పటేల్ భద్రయ్య, అమరారం ఉపసర్పంచ్ కొమరం రాంబాబు, బిఆర్‌ఎస్ నాయకులు, సీనియర్ నాయకులు బుల్లిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పొలిబోయిన నరేష్, కొట్టెం ప్రసాదన, వజ్జ దవరథం, వార్డ్ మెంబర్లు యాలం మల్లయ్య, తోలేం సాగర్, యాలం పెంటయ్య, కుర్సం రామ్మూర్తి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో నుండి జనరల్ ఒకేషనల్ కలిపి మొత్తం విద్యార్థులు 260 మందికి 250 మంది 100% విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్ర సమీపంలో వంద మీటర్ల వరకు 144 సెక్షనన్ను అమలు చేశారు. నిమిసం నిబంధనప అమలు చేయడంతో ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.

# పకడ్బందీగా సాగునీటి సరఫరా చేపట్టాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం, మార్చి 16 ప్రభాతవార్త:**

జిల్లాలో పంట నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా సాగునీటి సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నెసీప్ప ద్వారా సాగునీటి సరఫరాపై నీటిపారుదల, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టి నీటి విడుదలపై కార్యాచరణ సమర్పించాలన్నారు. బీబీసీ క్రింద ఎక్కువగా ఆరుతడి పంటలు ఉన్నాయని, ఈ పంటలకు ఇప్పటికే నాలుగు నుండి ఐదు తడులకు నీరందించామన్నారు. బోనకల్ మండలం నారాయణపురం, ఆళ్లపాడు, గోవిందాపురం గ్రామాల్లో పంట పాక్షికంగా దెబ్బతిన్నదని నష్ట నివారణకు నీళ్ల విడుదల చేయాలని, చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకోవాలని, సెక్టార్ల వారీగా ప్రణాళిక చేపట్టాలన్నారు. అదేవిధంగా సత్తుపల్లి, తల్లాడ, వైరా తదితర ప్రాంతాలకు నీరందించిచామని, పంట కోతకు వచ్చిన ప్రాంతాలు, ఎంతమేర విస్తీర్ణం పూర్తి వివరాలతో వ్యవసాయ శాఖ నివేదిక ఇవ్వాలని, ఆ నివేదికను బట్టి నీటి సరఫరా అవశ్యకతను గుర్తించి తదనుగుణంగా



చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నీటిపారుదల సిఈ శంకర్ నాయక్, ఎస్ఈలు ఆనంద్ కుమార్, నర్సింగరావు, ఈఈలు శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, అనసీయ, రామకృష్ణ, వ్యవసాయశాఖ ఏడీలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఇంటి ముందు భాధిత మహిళ నిరసన

**కొత్తకొండ వీరభద్రుని సాక్షిగా వివాహమాడారు**
**ఆర్థికంగా శారీరకంగా వాడుకుని వదిలేశాడు**
**న్యాయం కోసం ప్రియుడి ఇంటి ముందు బైటాయింపు**

**వేలేరు ప్రభాతవార్త మార్చి 16:** భర్త చనిపోయి ఒంటరిగా నివసిస్తున్న మహిళను గ్రామంలోని ఓ యువకుడు మాయ మాటలు చెప్పి లోబర్చుకుని మోసం చేయడంతో గురువారం ప్రియుని ఇంటి ముందు పోరాటానికి సిద్ధపడింది. భాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ముత్తోజు అజయ్ అనే యువకుడు గత నాలుగు సంవత్సరాల క్రితం తనకు పరిచయం అయ్యాడని తనకు లేని పోని మాయమాటలు చెప్పి కొత్తకొండ వీరభద్రుని సాక్షిగా వివాహం చేసుకున్నాడని తెలిపింది. అప్పటి నుండి ఇద్దరం కలిసే జీవిస్తున్నామని మా వివాహం అనంతరం అజయ్ స్వగ్రామంలో 15లక్షలతో సొంతంగా ఇంటిని నిర్మించు కున్నామని తెలిపారు. కారు భైకు మొబైల్ తన స్వంత డబ్బుతో కొనిచ్చానని వరకట్నం కింద అప్పజెప్పానని తన చెల్లి పెళ్లి తర్వాత ఇంటికి తీసుకు వెల్తానని నమ్మించి ఇప్పుడు పది రోజులుగా వదిలి వెళ్లాడని అన్నారు. ఎర్రబెల్లికి వెల్తే తనకుటుంబ సభ్యులు





మూకుమ్మడిగా దాడి చేసి కొట్టారని ఆ తర్వాత గ్రామ సర్పంచ్ దగ్గరకు వెళ్లి పిర్యాదు చేశానని ఈ నెల 19న పెద్ద మనుషలు సమక్షంలో పరిష్కరించుకుంటామని ఇరువర్గాల వ్యక్తులు తెలిపామని అన్నారు. గత నాలుగు రోజులుగా సైదాపూర్‌లోని తన తల్లిగారింటికి వచ్చి భెదిరింపులకు పాల్పడుతున్నాడని పంచాయితి పెట్టిస్తే చంపుతామని భయబ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఏం చేయాలో అర్థం కాక ఎర్రబెల్లికి వచ్చి అజయ్ ఇంటికి ముందు న్యాయపోరాటం చేసు్తన్నానని, గ్రామ పెద్దలు నాయకులు తనకు న్యాయం చేయయాలని వేడుకున్నారు.

# పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడిచ్చే వరకు నిద్రపోయేది లేదు

**నడికూడ,ప్రభాతవార్త:** పరకాలలో ఎమ్మెలే య్ చల్లా ధర్మారెడ్డిని ఓడిచ్చే వరకు నిద్రపోయేది లేదని ఇక నుండి నీనంటే ఏంటో చూపిస్తానని ఉమ్మడి పరకాల స్వశక్తి కరణ కోఆర్డినేటర్,పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఎమ్మెల్యే చల్లాపై ఘాటు వాఖ్యలు చేశారు.నీను కుంటుకుంటూ వస్తేనే ఇలా ఉంది నడుచుకుంటూ వస్తే నీ పరిస్థితి ఏంటని నేనంటే ఏంటో చూపిస్తానని సవాల్ చేశారు.నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో బీజేపి పార్టీ స్వశక్తి ఆద్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి పరకాల స్వశక్తి కరణ కోఆర్డినేటర్ గా నియమితులైన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అదికారమే లక్ష్యంగా బీజేపి పార్టీ తెలంగాణలో కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లతో ప్రజల్లో అశేష స్పందన ఉందని అన్నారు.ఎంతో మంది త్యాగాలతో సాదించుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబమే బాగుపడుతుందని అన్నారు.తెలంగాణలో ఒక్కరు కూడా సంతోషంగా లేరని అన్నారు. సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తాను గెలిపించుకున్న సర్పంచులే వ్యతిరేఖంగా పార్టీలు మారుతున్నారని అన్నారు.9 కోట్ల రూపాయల ప్రజాధనంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి చెన్నకేశవగుట్టల్లో తక్కువ ధరకు ఓట్లు వేసి గెలుపించుకున్న ఓటర్ల దగ్గర తక్కువ ధరకు భూములు కొని ఎక్కువ ధరకు అమ్ముకున్న నీవు రియల్ ఎస్టేట్ వ్యాపారివా.. రాజకీయ నాయకుడిటఅని ప్రశ్నించారు.గతంలో ఏ ఎమ్మెల్యే సంపాదించని డబ్బులు ఇపుడు ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి సంపాదించారన్నారు. కంఠాత్మకూర్ గ్రామంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వలేదని కేంద్రం నిదులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు,గ్రామపంచాయతీ భవనాలకు,రైతువేదికలకు వారి శిలాఫలకాలు వేసుకున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ నిదులతోనే గ్రామాలు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు.గ్రామలకు ఇచ్చిన హామీలు నెరవేర్చనిది గ్రామలకు ఎలా వెళ్తావని అన్నారు.కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే ఈ ప్రాంత గ్రామాలకు వచ్చి ఓట్లు అడిగే నైతిక విలువ నీకు లేదన్నారు.పరకాల నియోజక వర్గంలో బీజేపి జెండా ఎగువేస్తామని అన్నారు.కంఠాత్మకూర్ గ్రామంలో బీజేపి జెండాను కూల్చడం కాదు ప్రజాక్షేత్రంలోకి వచ్చి మాట్లాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్,శకి్త కేంద్ర ఇంచార్జ్ ఎరుకల దివాకర్,సర్వాపూర్ గ్రామ ఉప సర్పంచ్ దండు సురేష్,నాయకులు బండ్ల రాజు,లక్ష్మణ్,పల్లెబోయిన రాజు,శివకుమార్ పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ పి.ప్రావీణ్యకు శుభాకాంక్షలు

**సిటీ ప్లానర్ వెంకన్న**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన పి.ప్రావీణ్యను ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగర ప్లానర్ బి.వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాకు సంబంధించిన సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న కారణంగా కార్పొరేషన్ నుండి కలెక్టర్‌గా బదిలీ చేయడం హర్షణీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ సిహెచ్.ప్రకాష్ రెడ్డి, బల్దియా ఏసీపీ ఎండీ బషీర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కురవి,మార్చి16,ప్రభాతవార్త:** మండలంలోని ఏకలవ్య ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రాన్ని గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్ర వసతుల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు పూర్తి అయ్యేవరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ సరిత, డిపార్ట్‌మెంట్ అధికారి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన కేతపాక సారయ్య,బొల్లం మొగిలి కుటుంబాన్ని కుటుంబాలకు తెలంగాణ రైతు రుణ మోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శి ంచారు.ఆయన వెంల పరామర్శించిన వారిలో బీసీ నాయకుడు వరికెల కిషన్‌రావు,నాయకులు నవత శివాజీ, నరసింహారావు, నాగుర్ల చినబాబురావు, చిరంజీవి, రాజయ్య, వీరన్న, నరేష్, బాపురావు, మొగిలి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించడం నేరం

**మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములను ఆక్రమించడం నేరం అని మరిపెడ తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ అన్నారు. గురువారం మున్సిపల్‌కేంద్రంలోని పిఏసిఎస్ గోదాం సమీపంలో మరిపెడకు చెందిన దళితులు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చెపడుతుండగా క్షేత్రస్థాయికి వెళ్లి పనులను నిలిపివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో అభివృద్ధి కోసం ప్రభుత్వ భూమిని వివిధ భవనాలకు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పిఏసిఎస్ గోదాం సమీపంలోని 465సర్వే నెంబర్‌లోని భూమిని మరిపెడకు మంజురైన కోర్టు తదితర భవనాలకు కేటాయించడం జరిగిందన్నారు. రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా నమోదైన స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేయరాదని నిబందనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంబందిత భూమి పట్టాలు ఉంటే కార్యాలయానికి తెచ్చి రికార్డు చేసుకొని జిల్లా అధికారిని కలసి అర్జి పెట్టుకోవాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**కొడకండ్ల, మార్చి16 ప్రభాతవార్త :**



ఇంటర్‌పరీక్షలు ప్రారంభమైన రోజునే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికిచెందిన నాగజ్యోతి(18) హన్మకొండలోని సువిద్యా జూనియర్ కళాశాలకు సంబంధించిన హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ చదువుకుంటుంది. బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు హాజరైన నాగజ్యోతి పరీక్షరాసి హాస్టల్‌కు వచ్చి రాత్రి సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. వెంటనే తోటి విద్యార్థులతోపాటు కళాశాల యాజమాన్యం బాలికను ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిసింది. సంఘటన తెలిసిన వెంటనే మృతురాలి స్వగ్రామం నుంచి తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ ప్రజలు భారీగా సంఘటన స్థలానికి వెళ్లారు. కాగా, మృతురాలు నాగజ్యోతి చేతిమీద ఐ సారి అమ్మ, నాన్న అని రాసుకోవడం చూసి వారు కంటతడిపెట్టారు. విద్యార్థిని ఆత్మహత్యతో కళాశాల వద్ద పోలీసులు భారీగా మోహరించి ఆందోళనకు తావులేకుండా చర్యలు చేపట్టారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన రోజునే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తుంది. అసలు ఆత్మహత్యకు గల కారణాలు స్పష్టంగా తెలియకపోవడం, మృతురాలు కుటుంబ సభ్యులు స్వగ్రామానికి వస్తేగాని అసలు విషయం తెలుస్తుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## మద్యం మత్తులో నీటమునిగి వ్యక్తి మృతి

**డోర్నకల్, మార్చి16,ప్రభాతవార్త:**



ప్రమాధవశాత్తు మద్యం సేవించి నీటిలో మునిగి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మన్నెడ గూడెం గ్రామంలో గురువారం చొటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దుగ్గినేని మధు(45) అనే వ్యక్తి మద్యం సేవించి గ్రామసమీపంలో ఉన్న ఊరకుంట చెరువులో సరదాకోసం ఈతకు వెళ్లి అందులో మునిగి మృతిచెందాడని తెలిపారు. మృతునికి బార్య స్వరూప, కుమార్తె,కుమారుడు ఉన్నారు. ఈసంఘటన తెలుసుకున్న పోలీస్‌లు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి మృతునిబార్య స్వరూప ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యాంసుందర్ తెలిపారు.

## బాదిత కుటుంబానికి చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు గురువారం చెక్కు పంపిణి చేశారు. గ్రామానికి చెందిన టేకుల లక్ష్మినర్సమ్మ ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మంజూరి అయిన రూపాయలు 30వేల చెక్కును వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్‌గౌడ్, ఉపసర్పంచ్ మేడి వెంకన్న, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మొగిళి కేశవరెడ్డి, దేవ్‌సింగ్, భద్రయ్య, గుర్రం రవి, భూక్య రవీందర్, కట్టయ్య, యాకయ్య, బండి రమేష్, రామగోని రవి, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ లైన్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు

**-మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్**

మహాముత్తారం, మార్చి 16, ప్రభాతవార్త



11కేవి విద్యుత్ లైన్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. గురువారం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మహాముత్తారం, వజినేపల్లి గ్రామాలల్లో ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఎవరైనా సరే విద్యుత్ లైన్‌కు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సంచరించినట్లయితే సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. గుడుంబా, గుట్కా, గంజాయి, గేమింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మావోయిస్టులకు ఎవరూ కూడా సహకరించ వద్దని అన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ ఏసి మంజుల, పోలీస్, సిఆర్‌పిఎఫ్ జవానులు పాల్గొన్నారు.

## గట్టుమల్లు కుటుంబానికి జడ్పీ చైర్‌ఫర్సన్ చేయూత

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త




మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన కనుకుంట్ల గట్టుమల్లు ఇటీవలే మృతి చెందగా జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ సూచనల మేరకు పరామర్శించారు. బిఆర్‌ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ సోదరుడు జక్కు దినేష్ బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యంను అందజేశారు. వారివెంట బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:

దివ్యాంగులు బస్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ బస్‌డిపో మేనేజర్ జె.విజయ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌మేళాను నిర్వహించి బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన సదరంసర్టిఫికెట్, ఆధార్‌కార్డు,పాస్‌ఫొటో ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,నభి,వెలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే గండ్ర వెంటకరమణా రెడ్డి**

**-నిజాంపల్లి పెరిక కులస్థుల భవన మంజూరిపై సానుకూల స్పందన**

రేగొండ, మార్చి 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధులుగా పాల్గొని 83మంది లబ్దిదారులకు దాదాపు 83లక్షల పైబడి విలువ గల చెక్కులను అందజేశారు.

-నిజాంపల్లి పెరుక కులస్థులకు భవన మంజూరిపై సానుకూల స్పందన

మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిజాంపల్లి గ్రామానికి చెందిన సుమారు 50మంది పెరుక కులస్థులు గ్రామంలో భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతిని అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పెరుక సంఘం గౌరవ అధ్యక్షులు మైదం రవి, నాయకులు కానిగంటి సాంభయ్య, దొంగల రాజమౌళి, అక్కల రమేష్, సందేల మొగిలి, శ్రీనివాస్, చింతం కిరణ్ తదితరులు వినతిని అందించిన వారిలో ఉన్నారు. ఈకార్యక్రమలాల్లో పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ మహేందర్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మటికు సంతోష్, ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, జడ్పీటీసీ విజయ-ముత్యం, ఎంపిడిఓ జి.సురేందర్, తాసీల్దార్ షర్పుద్దీన్, వివిధ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షలు బాగా రాయాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రవణ్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాల, కళశాలలో పది విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. ధ్యానంతో చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవచ్చని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని అన్నారు. పరీక్షలు అంటే భయం విడనాడాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాయగలరని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో ముందుండాలనే ప్రయత్నంతో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మరమ్మతులు చేపించిన జడ్పీ చైర్‌ఫర్సన్

**-హర్షం వ్యక్తం చేసిన యాదవ వార్డు వాసులు**

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త

కాటారం మండలం గారెపల్లిలో గల యాదవ వార్డు యందు గత కొన్ని రోజులుగా త్రాగునీటి సౌకర్యం లేనందున వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు జడ్పీ చైర్‌ఫర్సన్ తక్షణమే స్పందింఇచ బోర్ మరమ్మతులను చేపించి వార్డు ప్రజలకు త్రాగునీటి కష్టాలను తీర్చారు. దీంతో యాదవ వార్డు వాసులు హర్షం వ్యక్తం చేశారు. జడ్పీ చైర్‌ఫర్సన్‌కు ఈసందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్, చీమల సత్యం, చీమల వంశీ తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీ సర్పంచ్‌ల నిరసనగలం

**-మండల సభకు గైర్హాజర్**

**-మిల్లుల చెల్లింపుల జాప్యంపై మండిపాటు**

**-తెచ్చిన అప్పులకు..వడ్డీల మోపు...**

చిట్యాల, మార్చి 16, ప్రభాతవార్త



అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే సకాలంలో బిల్లులు అందడం లేదని ఆరోపిస్తూ అధికార పార్టీ సర్పంచ్‌లు నిరసన గళం విప్పారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి గైర్హజరై నిరసన తెలిపినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామిడి రత్నాకర్ రెడ్డి, సిద్ధంకి భాస్కర్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులను అధికారులు వెంబడించి పనులు పూర్తి చేయాలని నిత్యం వేధింపులకు గురి చేశారని తెలిపారు. అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను పూర్తి చేశామని పేర్కొన్నారు. పనులు పూర్తి చేసి ఆరు మాసాలు గడిచినా చేసిన పనులకు ఎందుకు బిల్లులు చెల్లించడం లేదని మండిపడ్డారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 15లక్షల నుండి 6లక్షల వరకు బిల్లులు బకాయి పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించిన డబ్బులను చెల్లించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి నిధులను ప్రభుత్వం, అధికారులు మళ్లించుకుని తమకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు అప్పులు తీసుకు వచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేస్తే తమకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రయివేటు అప్పులకు వడ్డీలు మోపడై తమ కుటుంబాలు గడవని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించి ఆదుకోవాలని సర్పంచ్‌లు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతిపక్షాలపై దర్యాప్తు సంస్థలను ఉసుగల్పుతున్న బిజెపి ప్రభుత్వం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ప్రతిపక్షాలపై దర్యాప్తు సంస్థలపై ఉసుగల్పుతున్న బిజెపి ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం నిత్య బ్యాంకు హాల్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో దాస్యం వినయ్ భాస్కర్ ప్రభుత్వ చీఫ్ పశ్చిమ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతిపక్షాలపై బిజెపి ప్రభుత్వం కావాలని దర్యాప్తు సంస్థలను ఉసుగల్పుతోందని ఆరోపించారు. రైతుల తరపున పోరాడిన ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చివరకు ప్రభుత్వ పథకాలకు మార్గదర్శకాలుగా, నిజమైన గ్రామ అభివృద్ధి అంటే ఎలా ఉండాలో గంగదేవిపల్లి లాంటి ప్రత్యేకంగా చూపించిన బాలవికాస లాంటి స్వచ్ఛంధ సంస్థలను కూడా వదిలి పెట్టడం లేదు క్రైస్తవ, ముస్లిం మైనారిటీ సంస్థలను అణచి వేయడమే నరేంద్ర మోడీ ఏకైక లక్ష్యంగా కనబడుతోంది. బాలవికాస సంస్థలపై ఐటీ



దాడును తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్నారు. మహిళా బిల్లు కోసం పోరాడినందుకే కవితపై ఈడీ సిబిఐ కేసులను కుట్రపూరితంగా మోపారని అన్నారు. కేంద్రంపై పోరాడుతున్న ఇతర ప్రతిపక్ష పార్టీలను పైన కూడా బిజెపి కక్షపూరితంగా దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి తెలిసింది ప్రాజెక్టులను నిర్మించడం పేదరికాన్ని నిర్మూలించడం అయితే మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశాన్ని విడగొట్టడం తమను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీను ప్రభుత్వాలను పడగొట్టడం మాత్రమే నరేంద్ర మోడీకి తెలిసింది అని అన్నారు. ఈ నెల 23న హన్మకొండ జిల్లాలో రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పర్యటించనున్నారని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి వర్యులు ప్రారంభించ నున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కూడా మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించను న్నట్లు తెలిపారు. బండి సంజయ్ కవితకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మాస్టర్జీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



మాస్టర్జీ డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 50 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు మాస్టర్జీ విద్యాసంస్థల చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడి అసిస్ట్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 50మంది విద్యార్థులు ఎంపిక కావడంపై కళాశాల అకాడమిక్ డైరెక్టర్ సంగంరెడ్డి అచుత్‌రాజ్ యాదవ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రోలరాం ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఏడాది 2022-2023 విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 183 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని4 ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాహిత్య తెలిపారు. జెన్‌ప్యాక్, హెచ్‌అండ్‌హెచ్ కంపెనీ, వేదిక్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, కాన్స్‌ట్రిక్స్ మరికొన్ని ప్రముఖ కంపెనీల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు పేర్కొన్నారు.

# కామర్స్ విభాగంలో జాతీయ సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :

కేయూ కామర్స్ కళాశాల ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు "ఇమ్మికేషనన్స ఆఫ్ ఎన్.ఇ.పి.2020 ఆన్ మనేజ్మెంట్ ఎడ్యుకేషన్-ఇష్యుస్ అండ్ చాలెంజెస్" అనే అంశంపై ఈనెల 17,18తేదీల్లో విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు 17వ తేదీన జరుగు ప్రారంభ సమావేశంకు ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్ హాజరవుతారని, ఐసీఎస్ఎస్ఆర్ గౌరవ సంచాలకులు ఆచార్య బి.సుధాకర్‌రెడ్డి కీలక ఉపన్యాసం చేసానతరని, గౌరవ అతిథులుగా ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఆచార్య ఆర్.నాగేవ్వర్‌రావు, నాందేడ్ ఎస్ఆర్‌టీఎం యూనివర్శిటీ నుంచి ఆచార్య వాని లతుర్కర్, డీన్ ఆచార్య కె.రాజిరెడ్డి, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య పి.అమరావేణి పాల్గొంటారని, కళాశాల ప్రిన్సిపాల్, సెమినార్ డైరెక్టర్ ఆచార్య పి.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# బీటీ రోడ్డు పనులను మళ్లీ అడ్డుకున్న రైతులు

పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని చౌటుపల్లి నుండి చింత నెక్కొండ వరకు రెండు రోజుల నుంచి నడుస్తున్న బీటీ రోడ్డు పనులను స్థానిక రైతులు గురువారం అడ్డుకున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం నాణ్యతతో వేయడం లేదని స్థానిక రైతులు అడ్డుకున్నారు. అయినప్పటికీ సంబంధిత ఆఫీసర్లు బీటీ రోడ్డు నిర్మాణం వద్ద లేకుండా ఉన్నారని, కాంట్రాక్టర్‌ఇష్ట రాజ్యాంగ బీటీ రోడ్డు నిర్మాణం చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ఆఫించు మందంతో బీటీ వేయడం లేదని, మెటల్, మట్టి ఫార్మేషన్ రోడ్డు సరిగా నిర్మించకపోవడంతో బీటీ రోడ్డు నాణ్యతతో పోయడం లేదని రైతులు ఆరోపించారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఆఫీసర్లు కాంట్రాక్టర్లు పనులు నిలిపివేయకుండా చేయడం లేదని, దీంతో కాంట్రాక్టర్ ఇష్టరాజ్యాంగా మళ్లీ పనులు నిర్వహిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆఫీసర్లు ప్రజాప్రతినిధులు నాణ్యతతో రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బిల్లా రఘు మోహన్, బోడ రవి, ఇరుకు పాపారావు, సూరినేని సంపత్ రావు, చింతకాయల రాములు, పేరాల దేవేందర్ రావు, ఈద్దం రాజు, బిల్లా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# యూనివర్శిటీ బంద్ విజయవంతం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :



టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సీఎం కేసీఆర్ స్పందించనందుకు నిరసనగా అదేవిధంగా టీఎస్‌పీఎస్‌సీ బోర్డు చైర్మన్, సెక్రటరీ లను తొలగించి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్‌తో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ కాకతీయ యూనివర్శిటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం యూనివర్శిటీలోని అన్ని డిపార్ట్‌మెంట్లలో తరగతులు బహిష్కరణ చేసి బంద్ విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి యూనివర్శిటీ లైబ్రరీ నుంచి పరిపాలన భవనం వరకు రానయలీగా వెళ్లి రోడ్డుపై నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్తకార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ఆంధ్ర వలస పాలకుల పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలలో అన్యాయం జరుగుతుందని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంటే మనవాటా మనం సాధించుకోవచ్చని యూనివర్శిటీ కేంద్రాలుగా, కళాశాల కేంద్రాలుగా యువత, విద్యార్థి సమాజం అంతా కొట్లాడి సాధిస్తే స్వరాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, విద్యార్థులు, యువత సమాజమంతా కొట్లాడితే ఎనిమిదేళ్ల తరువాత విడుదల చేసిన నోటిఫికేసనన ఉద్యోగ పరీక్షలను సక్రమంగా నిర్వహించకుండా పేపర్‌లీకేజీలకు బోర్డుసిబ్బంది పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో కేయూ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అంబాల కిరణ్, చట్ల సతీష్, శివాజీ, ప్రశాంత్, వంశీ, క్రాంతి, మహేష్, సాయి, వంశీ, సాయివర్ధన్, ప్రణయ్, సాయికుమార్, కిషోర్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని బూరుగుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఇందిరా జితేందర్ రెడ్డి, ఎంపీపీ కమల పంతులు లతో కలిసి ప్రారంభించిన జిల్లా కో ఆపరేటివ్ సభ్యులు మహమ్మద్ సర్వర్. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, నాయకులు ఎలికట్ట వేణు, జనార్ధన్ రెడ్డి, చింతల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, మల్టీపర్పస్ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి: ఎంపిపి

రాయపర్తి, మార్చి 16, ప్రభాతవార్త



మహిళలు ఆర్థిక పురోగతిని సాధించడం ద్వారా ఆ కుటుంబాలు అభివృద్ధిలో ముందుంటాయని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి కాట్రపల్లి క్లస్టర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అండ్ స్త్రీ నిధి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకొని ఆర్థిక ప్రగతిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, స్థానిక సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఊపీఎం అశోక్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, సీసీ యాదగిరి, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

# రోళ్ళకల్లు బ్రిడ్జి సైట్‌ను పరిశీలించిన పంచాయతీరాజ్ ఎస్ఇ

పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్లు వద్ద బ్రిడ్జి సైట్‌ను పంచాయతీరాజ్ ఎస్ఇ రఘువీరారెడ్డి, ఈఈ శంకరయ్య, కాంట్రాక్టర్ రవీందర్ గురువారం పరిశీలించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద బ్రిడ్జి కం చెక్ డాం నిర్మించనున్నట్లు తెలిపారు. దీని నిర్మాణంతో రాయపర్తి పర్వతగిరి మండలాల ప్రజలకు రోడ్డు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి బాబురావు, ఏఈ కిరణ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణకు చేసిందేమి లేదు

## కేంద్ర మంత్రికి కిషన్‌రెడ్డికి ఎమ్మెల్యే బహిరంగ లేఖ



నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రం నుండి పార్లమెంట్ సభ్యుడిగా కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ ఈ ప్రాంత బిడ్డగా కేంద్రమంత్రిగా ఉన్నారు కానీ కేంద్రమంత్రిగా ఉన్న మీరు ఆ బాధ్యతలు మరిచి అడ్డగోలు చిల్లర విమర్శలకే పరిమితమయ్యారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎమ్మెల్యే బహిరంగ లేఖ రాశారు. ఏనాడు తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేయలేదు. నాడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయినట్టుగానే నేడు కేంద్రమంత్రిగా ఉండి కూడా తెలంగాణకు ఒక్క రూపాయికి కూడా తేలేక ఒక అసమర్థునిగా మిగిలిపోతున్నారు. పక్క రాష్ట్రాలకు కేంద్రం నిదులిస్తుంటే పట్టించుకోకుండా సిగ్గులేకుండా ఇక్కడ రాజకీయాలు చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరి వరదల సమయంలో వెయ్యి కోట్ల సహాయాన్ని అడిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హైదరాబాద్‌లో భారీ వర్షాలతో వరదలొస్తే బండి పోతే బండి ఇస్తాం అంటూ డంబాచారాలు పలికి అర్ధరూపాయి సాయం కూడా చేయలేకపోయారు. తెలంగాణ ప్రభుత్వమే వారిని ఆదుకుంది. వరంగల్ జిల్లాలో గత ఏడాది జనవరిలో వడగల్ల వాన సృష్టించిన విధ్వంసానికి రైతులు తీవ్రంగా నష్టపోతే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రికి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి అందించి ఆదుకుంది. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మీరు మాత్రం అర్ధరూపాయి సాయం చేయకపోగా కనీసం ఇటువైపు చూడనూలేదు. తెలంగాణకు ప్రతి విషయంలో మొండిచెయ్యి చూపుతారు కానీ బిజెపి పాలిత రాష్ట్రాలకు, ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రం అడుక్కుండానే నిధులు ఇస్తూ మీ ప్రభుత్వం వక్రబుద్ధిని చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని వరదసాయం అడిగితే మొండిచేయి చూపించిన మోదీ సర్కారు. బిజెపి పాలిత.. ఎన్నికలున్న ఐదు రాష్ట్రాలకు రూ.1,816.16 కోట్లను ప్రకృతి వైపరీత్యాల సహాయనిధి కింద కేటాయించింది. మోదీ సర్కారు.. గోదావరి వరదల సమయంలో మాకు రూ.వెయ్యి కోట్లు వరద సాయం ఇవ్వాలని తెలంగాణ సర్కారు కేంద్రాన్ని అడిగింది. ఒక్క రూపాయి కూడా మంజూరు చేయని బిజెపి ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రానికి రూ.941.04 కోట్లు, మేఘాలయ రాష్ట్రానికి రూ.47.33 కోట్లు, అస్సాంకు 520.466 కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు 239.31 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణపై బిజెపి ప్రభుత్వం సవతితల్లి ప్రేమను చూపుతుంది. మీ చేతగాని తనం తెలంగాణకు శాపంగా మారింది. అర్ధరూపాయి కూడా తెలంగాణకు విపత్తులకు వచ్చే సహాయనిధిని తేలేకపోయారు.. ఇది చేతకాదు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వారి కుటుంబంపై చిల్లర విమర్శలు చూస్తూ నిస్సిగ్గుగా నీచ రాజకీయం చేస్తున్నారు. ప్రజల అవసరాలను విస్మరించి ప్రశ్నించిన వారిపై, నిలదీసిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు. తెలంగాణకు రావాల్సిన నిధుల్లో అన్యాయం, ఈ ప్రాంతానికి హక్కుగా రావాల్సిన వాటాలపై కేంద్రాన్ని అడగడం చేతకాదు. ప్రకృతి వైపరిత్యాలకు కేంద్రం నుండి నిధులు తీసుకురావటానికి చేతకాలేదు కానీ అడ్డగోలు విమర్శలు, అబద్దపు కూతలు చేస్తూ అసమర్థుడిగా మిగిలిపోతున్నారు. తెలంగాణను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను చూసి ఓర్వలేక చిల్లరమల్లర విమర్శలు చేస్తూ అధికార వాంఛతో అడ్డదారులు తొక్కుతున్నారు. దమ్ముంటే తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కేంద్రంలోని మీ మోదీ ప్రభుత్వంతో మాట్లాడండి. చేతనైతే తెలంగాణకు విపత్తు సాయం తెచ్చి మాట్లాడండి. మీ వికృత రాజకీయ క్రీడలను ప్రజలు గమనిస్తున్నారు. మీ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుంది. ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో కేంద్రమంత్రి అయిన మీరు, ఈ ప్రాంత ప్రజల అవసరాలను విస్మరించి నిస్సిగ్గుగా చిల్లర రాజకీయాలను చేయటం హేయమైన చర్య. దీనికి మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.

# ఎమ్మెల్యే పై వచ్చిన నిరాదరణ అరోపణలు ఖండిస్తున్నాం

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త
ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై వచ్చిన నిరాదరణ ఆరోపణలు ఖండిస్తున్నామని బీఆర్‌టీయు శ్రామిక మహిళ రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో డిసిపివోగా పనిచేసిన మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు తమ కుమారుడికి నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దివ్యాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి నుండి ప్రాణహాని ఉందని ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని బీఆర్‌టీయు శ్రామిక మహిళా రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి, ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ మోహన్ రావు, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. 2020సం నుండి



ఐసిపిఎస్‌లో పనిచేస్తున్న తన తోటి ఉద్యోగిని తనను మహేందర్ రెడ్డి లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని జిల్లా కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శాఖ పరంగా విచారించి ఆరోపణలు నిజమని నిర్ధారించి మహేందర్ రెడ్డి పై శాఖపరమైన చర్యలు తీసుకున్నారని దీనిలో ఎమ్మెల్యే పాత్ర ఉందని చెప్పడంలో నిజం లేదని అన్నారు. నెక్కొండ మండలంలోని తండాలో శిశువు విక్రయం జరిగిన సంఘన నాలుగు నెలల క్రితం జరుగుతే పై ఆరోపణలు దాదాపు రెండు సంవత్సరాల నుండి జరుగుతున్నదని శిశు విక్రయం కేసులో ఎమ్మెల్యే మాట విననందున కక్షగట్టి సదరు మహిళతో ఫిర్యాదు చేయించారని చెప్పడంలో వాస్తవం లేదని అన్నారు. నర్సంపేట శాసనసభ్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ కుటుంబంతోనే పట్టణ కేంద్రంలో నివాసం ఉంటున్నాడని సమస్య ఉందని వచ్చిన వారి సమస్యను పరిష్కరించే వారే తప్ప ఒకరికి హాని చేసే తత్వం తనది కాదని అన్నారు.

## స్పీడ్ పోస్టు ద్వారా శ్రీరామనవమి తలంబ్రాలు



నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త
శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానంలో జరిగే సీతారాముల కళ్యాణానికి సంబంధించిన తలంబ్రాలను ఇంటి వద్దకే స్పీడ్ పోస్టు ద్వారా అందించడానికి తపాలా శాఖ సన్నాహాలు చేసింది. అంత్రాలయ అర్చన కళ్యాణ తలంబ్రాలు 450, ముత్యాల తలంబ్రాలు 150. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్, నర్సంపేట పోస్టు మాస్టర్ దార్ల రాజేందర్ మరియు పోస్టల్ సిబ్బంది అశోక్, సరేష్, సంపత్, శ్రీకాంత్, పరుశురాం, శాబుద్దీన్, కృష్ణ కిషోర్, అనూష, లావణ్య, రవళి, రవి పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగ పర్చుకోవాలి



నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం అందరికి కంటివైద్యాన్ని అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని రేలకుంట గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన సందర్శించారు. గ్రామ ప్రజలు తప్పనిసరిగా ఈ శిబిరంలో పాల్గొని తమకు ఉన్న కంటి సమస్యలను సంబందిత రైతుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కంటివైద్య పరీక్షలు చేసుకున్నారు. వీరి వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బొల్లికొండ, గొట్లకొండ గ్రామాల్లో దొంతి యాత్ర

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



దొంతి మాధవరెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో బొల్లికొండ గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ తండా వాసులకు కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తండాలో చాలా మందికి ఉపాధి లేక ఇప్పటికీ ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. గొప్ప గొప్ప మాటలు చెప్పే కేసీఆర్ గిరిజనులకు ఏం చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ గిరిజనులందరికీ పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఉసే ఎత్తడం లేదని మండిపడ్డారు. గిరిజనులందరికీ హైదరాబాద్‌లో బంజారా భవన్ కట్టిస్తామనీ చెప్పినోడు కనీసం ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసినోడిని మళ్ళీ గెలిపిస్తే మనం బ్రతకడానికి లేకుండా రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తాడనీ అన్నారు. మళ్ళీ మనమందరం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటేనే మన భవిష్యత్తు బంగారంల ఉంటుందని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, బొల్లికొండ గ్రామ సర్పంచ్ బానోతు శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, తిరుమల్, సాయికృష్ణ, మహిపాల్ రెడ్డి, ప్రశాంత్, శివ, సురేష్, రత్నం, ప్రకాశం, చంద్రు, వెంకన్న, శ్రావణ్, శివశంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి జయంతి



నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త
బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం కృషి చేసిన మహనీయుడు మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు రాష్ట్రం ఏర్పడాలని తన ప్రాణాన్ని సైతం అమర నిరాహార దీక్షతో పణంగా పెట్టిన మహనీయుడు. అజరజీవి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. మండల కేంద్రం నుండి బస్టాండు కూడలిలో గురువారం అరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పురం భద్రీనాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తన ప్రాణాలను సైతం అర్పించాడని దీంతో దేశంలోని ఆయా బాషల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన అమరణ నిరాహార దీక్ష దిక్సూచిగా మారి అనేక బాషా ప్రాయుక్త రాష్ట్రాలు ఏర్పడడానికి కారణమయ్యాడని గుర్తు చేశాడు. ఆయన స్ఫూర్తి, ఆశయ సాధన, నిర్విరామ కృషిని నేటి యువత ఎల్లవేళలా గుర్తు పెట్టుకోవాలని ఆయన కోరారు. అనంతరం బస్టాండులోని ప్రయాణికులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ఉపాధ్యక్షుడు గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి శివనాత్రి శ్రీనివాస్, సంఘ సభ్యులు మురికి మనోహర్, రవీందర్, నీల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పురం సతీష్, పుల్లూరి శివప్రసాద్, పూర్ణచందర్, చంద్రమౌళి, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో వైభవంగా గుట్టముసలమ్మ తల్లి జాతర

**-ఆదివాసీ జాతరలను గొలుసుకట్టు జాతరలుగా నిర్వహించాలి**

**-కొమురం ప్రభాకర్ పేసా కోఆర్డినేటర్**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త :** మంగపేట మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గుట్టముసలమ్మ జాతరను ఆదివాసీ సంస్కృతి-సాంప్రదాయల బద్దంగా ఘనంగా నిర్వహించారు. పోయిన మంగళవారం రోజున మండేమేలిగి, బుధవారం ఒక్క పొద్దులు గుట్ట నుండి ముసలమ్మ దేవతను తీసుకొచ్చుట, గురువారం గుట్టనుండి వనదేవతను తీసుకొచ్చి ముసలమ్మను, వనదేవతలను ఎదురుకోలు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా డోలి వాయిద్యాలు, సన్నాయి మెల్లాలతో, ఆదివాసీ నృత్యాల నడుమ ఘనంగా నిర్వహించారని పేసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ మీడియాకు తెలియజేశారు. ఆది ఎ ా స ీ ల ు నిర్వహించుకునే చిన్న చిన్న పిల్ల జాతరలను ప్రభుత్వాలే చొరవ చూపి గొలుసుకట్ట జాతరలుగా నిర్వహించి ఆదివాసీల సాంప్రదాయాలను కాపాడాలన్నారు. శుక్రవారం మొక్కలు చెల్లించుట, శనివారం తిరిగి దేవతను వన ప్రవేశం చేయుట జరుగుతుందన్నారు.ర ఈ కార్యక్రమంలో దేవరబాల కొమురం రామయ్య, గ్రామ పెద్దలు కొమురం చిన్న సమ్మయ్య, నర్సింగరావు, కుల పెద్దలు రేష నర్సింహారావు, మాజీ సర్పంచ్ కొమరం నర్సింహరావు, మాజీ ఎంపీటీసీ కొమురం సారయ్య, కొమురం నర్సయ్య, టీచర్, కొమురం బాలయ్య, పోలేబోయిన బిక్షపతి, పేసా కమిటీ కొమురం రవికుమార్, కొమురం మహిపాల్, కొమురం భీమ్ యూత్ అధ్యక్షుడు కొమురం మధు, రేష మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యం అయితే పరీక్షకు అనుమతించకపోవడం అనే నిబంధన సరైంది కాదు

**-ఎస్ఎఫ్ఐ**



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ఫైనల్ ఎగ్జామ్స్ సందర్భంగా ప్రభుత్వం గత కొన్ని ఏండ్లుగా నిమిషం ఆలస్యమైనా గానీ పరీక్షకు హాజరు కానివ్వడం లేదని, దీనివల్ల అనేకమంది విద్యార్థులు ఫెయిల్ కావాల్సి వస్తుందని, వెంటనే నిమిషం ఆలస్యం అయితే పరీక్షకు అనుమతించకపోవడం చాలా దారుణం అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఏటూరునాగారాం మండల నాయకులు కోయిల శివకేశవ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలలో విద్యాసంస్థలలో అనేక మంది ఉద్యోగుల ఇష్ట రాజ్యాంగ అనుకున్న సమయానికి సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్న తరుణంలో పరీక్షలు రాస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నిమిషం ఆలస్యం అనే నిబంధన పెట్టడం సరైనది కాదన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన మారుమూల గ్రామాల నుంచి రవాణా సౌకర్యం లేని ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులను నిమిషం ఆలస్యమైతే పరీక్షకు హాజరు కానివ్వకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు నిరుత్సాహానికి గురై ఆవేదనతో ఇబ్బందులు పడి మిగతా పరీక్షలో కూడా సరైన దృష్టి పెట్టి రాయలేని పరిస్థితి ఉంటుందని, దానివల్ల ఉత్తీర్ణత శాతం పడిపోతుందని అన్నారు. ప్రభుత్వం మొదటగా విద్యార్థులకు ఉచిత ప్రయాణము, పరీక్ష కేంద్రం దగ్గర కనీసం మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రయత్నాలు చేస్తే బాగుంటదని కోరారు. విద్యార్థులందరికీ సమయం ఆలస్యమైనా గాని పరీక్ష అనుమతించాలని, ఆర్టీసీ బస్సులతో ఉచిత ప్రయానం కల్పించాలి, అదేవిదంగా పరీక్షా కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్వామి, రవితేజ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలపై అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం

**ఎండిపోతున్న మొక్కలు**


**పట్టించుకోని అధికారులు**



**మంగపేట మార్చి16, ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న నర్సరీలపై అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో నర్సరీల్లో ఉన్న మొక్కలు ఎండి పోతున్నాయి. అధికారులు, సిబ్బంది ఏవిధంగా వ్యవహరిస్తురో కమలాపురం కాలనీ రోడ్డు ప్రక్కనే ఉన్న నర్సరీలో ఎండి పోయిన మొక్కలు చూస్తే స్పష్టంగా కన్పిస్తోంది.తెలంగాణా రాష్ట్రంలో గ్రామాలల్లో ప్రభుత్వ స్థలాలల్లో అటవీశాఖ అధికారులు మొక్కలను పెంచుతున్నారు. ఆసమయంలో వాటిని పరిరక్షించడానికి ప్రత్యేకంగా ఒక మనిషిని పెట్టి వాటి రక్షణను చూస్తారు. దీనిపై స్థానిక అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. అయితే కమలాపురంలోని నర్సరీలో వేలాధి మొక్కలను పెంచుతున్నారు.

అయితే ఆమొక్కలు నిర్వాహణ సక్రమంగా లేక ఎండి పోయాయి, ఎండి పోయిన తర్వాత నీళ్ళు పడుతున్నారు. మంగపేట మండలంలోని కొన్ని కొన్ని నర్సరీలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనితో ప్రభుత్వాని నిర్వాహణ వ్యయం కూడా పెరుగుతుంది. అటవీశాఖ అధికారులు సిబ్బంది వసూళ్ళ మీద ఉన్న శ్రద్ద వారు ఏర్పాటు చేసిన నర్సరీల మీద కన్పించడం లేదు. అడవుల్లో ఎండిపోయి క్రింద పడిన చెట్టును వంట చెరుకు కోసం తెచ్చు కుంటుంటే వారి వద్ద నుండి మాముళ్ళు వసూళ్ళు చేస్తున్నారు. అదే విధంగా ట్రాక్టర్ యజమానుల నుండి అడవుల్లో నివాసం ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్న వారి నుండి గ్రామాలల్లో ఉపాధి కోల్పోయి ఇతర ప్రాంతాలకు వెళ్ళాలంటే పేపర్ల మీద సంతకాలు చేయాలంటే మాముళ్ళు ముట్ట చెప్పాల్సిందే నిత్యం గ్రామాలల్లో తిరుగుతున్న అధికారులు, సిబ్బంది కనీసం నర్సరీల నిర్వాహణపై పర్యవేక్షణ లేక పోవడం వారు విధి నిర్వాహణలో ఏవిధంగా వ్యవహరిస్తున్నారో అర్ధమవుతుంది. అసలే వచ్చేది ఎండాకాలం ఎండాకాలం ప్రారంభంలోనే ఈవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే ఎండాకాలంలో ఇంకా ఎంత దారుణంగా ఉంటుందో ఆలోచన చేయాలి, అటవీశాఖ అధికారులు మంగపేట మండలంలోని ఉన్న నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నర్సరీలల్లో ఉన్న మొక్కలు ఎండి పోకుండ చర్యలుత తీసుకొవాలని నిత్యం ఒక అధికారి ప్రత్యేకంగా నర్సరీలను పర్యవేక్షించి మొక్కలు ఎండి పోకుండా చూడాలని కోరుతున్నారు.

# జోరున కురిసిన రాళ్లవాన



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండల గురువారం మధ్యాహ్నం సుమారు రెండు గంటలపాటు వడగళ్లతో రాళ్లవాన కురిసింది. మండలంలోని మచ్చాపూర్, బుసాపూర్, దుంపెల్లి గూడెం గ్రామాలలో వానరాల్లు ప్రజలు గమనించారు. మండల వ్యాప్తంగా వరిపంట, పొట్ట దవలో ఉన్న సమయంలో వర్షం పడటం ఏమంత మంచిది కాదని రైతులు అంటున్నారు. మరో మూడు రోజులపాటు సూచన ఉన్నందున వాతావరణ శాఖ వార్తతో బెంబేలెత్తిపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎలాంటి వడగళ్ల వాన కురవలేదు అని చాలా కాలం తర్వాత వడగళ్ల వాన పడిన వార్తను ప్రజలు విన్నారు.

# ములుగు వార్త

## ఐబి అధికారులతో ఎమ్మెల్యే సీతక్క సమీక్ష



**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే డా. సీతక్క గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తలాపునే గోదావరి ఉన్న ఇక్కడి నుండి గోదావరి జలాలు పక్క నియోజకవర్గాలకు తరలించుకు పోతున్నారని, మన ప్రాంతానికి చుక్క నీరు రాకపోవడం వల్ల రైతులకు సాగు నీరు అందక పంటలు దెబ్బ తింటున్నాయని అన్నారు. ఎస్సారెస్పీ కాలువలు ఆధునీకరించాలని, వెంకటాపూర్ మండలంలోని రామప్ప నుండి కేశవాపూర్ వరకు కెనాల్ ఆధునీకరించాలని, ములుగు మండలంలోని దేవగిరి పట్నం, పత్తిపల్లి, పొట్లాపూర్, సర్వాపూర్, కాశిందేవి పేట, అంకన్న గూడెం, రాయిని గూడెం గ్రామాల రైతులకు సాగు నీరు అందించాలని అన్నారు. కొడిశల కుంటకు మంజూరైన దేవాదుల పైపులైన్ పూర్తిచేసి రైతులకు సాగు నీరందించాలని, రామప్ప నుండి లక్కవరం రామప్ప నుండి కొడిశల కుంట వరకు మంజూరైన దేవాదుల పైపులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని, కెనాల్‌ను ఆధునీకరించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించాలని అధికారులకు సీతక్క సూచించారు.

## ఆర్థిక సహాయం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలం లోని పసర గ్రామంలో గజ్జి మల్లి కార్జున్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా అతనితో చదువు కున్న మిత్రులు ఏ విధంగానైనా చనిపోయిన మిత్రుని కుటుంబా నికి సహాయం చేయాలని సంకల్పంతో మిత్రులందరి నుండి సేకరించి గురువారం రూ.50వేలను మృతుని భార్యకు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మిత్రులు మాట్లాడుతూ.. ఉద్యమకారునిగా పేరు సంపాదించిన ఎలాంటి ఆస్తులు సంపాదించని తమ మిత్రుడు కుటుంబాన్ని ఆదుకోవాలని నిశ్చయంతో మిత్రులందరికీ తలా కొంత వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి విరాళాలుగా సేకరించి ఇవ్వడం జరిగిందన్నారు. కాక మిత్రుల ఆర్థిక ఔదార్యాన్ని ప్రతి ఒక్కరు ప్రశం సించారు. స్నేహానికి నిజమైన అర్థం చెప్పారని కొనియాడారు. ముందు తరాల వారికి స్ఫూర్తిగా నిలిచారిని కొనసాగాలని అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పైడాకుల మహేష్ స్రవంతిల కుమారుడు బుధవారం ఈతకు వెళ్లి మృతి చెందగా గురువారం ఎమ్మెల్యే సీతక్క మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మహేష్ స్రవంతిలకు ఏలోటు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. విధి రాతను ఎవరు తప్పించలేమని బాధపడవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, సర్పంచ్ ఎండి అహ్మద్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖభీర్, నల్లెల భరత్‌కుమార్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు, మేడం రమణ కర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో నాణ్యత కరువు..

## మాముళ్ల మత్తులో అధికారులు...!

## ముడుపుల వ్యవహారమే పర్యవేక్షణ లేమికి కారణమా..?



**మల్హర్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త**

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత కరువై గుత్తేదారు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తూతు మంత్రంగా నిర్మాణ పనులు చేపట్టడంతో రూ.50లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం అయిన సంఘటన మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. మారుమూల పల్లెల్లోని రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు రైతుల రవాణా సౌకర్యార్థం మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలోని ప్రకృతి వనం నుంచి తాడిచర్ల ఎర్రగుంట వరకు పంట పొలాల మీదుగా సుమారు రెండు కిలోమీటర్ల మేర(ఈజీఎస్) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.50లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్ట్ పనులు చేపట్టిన గుత్తేదారు నిబంధనలు పాటించకుండా పైన పటారం లోన లొటారం అన్నట్లుగా పనులు చేసి చేతులు దులుపుకున్నాడు. కాగా అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు మాముళ్ల మత్తులో జోగుతూ ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో గుత్తేదారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. నిర్మాణంలో భాగంగా ఎంఎం కంకరకు అడుగు భాగంలో ఎర్రమట్టి పైపై పూతలుగా పోయడంతో కంకర కూడా



మునుగకపోవడమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. రోడ్డు నిర్మాణం చేస్తున్న క్రమంలో రోలర్ తొక్కిస్తూ వాటర్‌తో క్యూరింగ్ చేయకపోవడం వల్ల పదికాలాలు ఆగల్సిన రోడ్డు ఆదిలోనే హంస పాదులా తయారైనట్లుగా స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పనులపై పర్యవేక్షణ చేసి నాణ్యత లోపంగా పనులు చేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# ఆంగ్ల విభాగంలో గ్రేస్ ఎస్ జాకబ్ డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ విదేశీ పరిశోధకురాలు గ్రేస్ ఎస్ జాకబ్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గ్రేస్ ఎస్ జాకబ్ "టీచింగ్ ఓరల్ స్కిల్స్ యట్ మిడిల్‌స్కూల్ లెవల్ ఇన్ ఇండియన్ స్కూల్స్ ఇన్ ఒమాన్ : ఎ కేసు స్టడీ" అనే అంశంపై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ బి.దీపా జ్యోతి పర్యవేక్షణలో పూర్తిచేశారు. సౌదీ అరేబియా, ఒమాన్‌కు చెందిన డాక్టర్ గ్రేస్ ఎస్ జాకబ్‌ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించేలా చూడాలి..

## అసైన్డ్ భూములకు పట్టాలు వచ్చేలా దృష్టి సారించాలి..

## వాడీవేడిగా కొనసాగినా సర్వసభ్య సమావేశం

## ప్రగతి నివేదికలు సరిగా లేకపోవడంపై జుగుబ్స

**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త**

లక్ష్మీపూర్ కేంద్రంలో కొనుగోలు చేసినా ధాన్యం డబ్బులు చెల్లించకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అసైన్డ్ భూములకు పట్టాలు వచ్చేలా అధికారులు దృష్టి సారించాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు. ధాన్యం డబ్బులు విషయంలో జాప్యం జరుగకుండా రానున్న సీజన్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తహశీల్దార్ జివాకర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరా లేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు. సీసీ రోడ్డు డ్యామేజీ అయినా పట్టించుకునే వారే లేరన్నారు. నీటి పెంపునకు మూడు బిందెలు ఇస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. స్థానిక సమస్యల పోరుతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులం తిరుగలేక పోతున్నామన్నారు. పంచాయతీలలో తీర్మాణాలు ఇష్టారాజ్యంగా చేసుకుంటున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఫ్రిజింగ్ మూలంగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇచ్చ పరిస్థితి లేదని అన్నారు. ఆయూష్మాన్ భారత్‌పై పూర్తి స్థాయిలో అవగాహన లేదన్నారు. ఏదైనా సమస్యలు షబ వేదికగా మాట్లాడితే మధ్యలో వేరే విషయాన్ని మాట్లాడి సమయాన్ని వృధా చేస్తూ సభ్యులను అగౌరవ పరుస్తున్నారన్నారు. ప్రగతి రివేదికలు సరిగ్గా ఇవవ్వం లేదని, ఆయా శాఖల్లో జరుగుతున్న కుంభకోణాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రేషన్ బియ్యం సక్రమంగా రావడం లేదని కోటా ఎక్కడా ఆగిందని అన్నారు. అభివృద్ధి పనులకు ఇసుక అక్రమ రవాణాతో ఇబ్బందులు ఎదురౌతున్నాయని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. తిమ్మనకుంట, ఎర్రగుంట, దామెరకుంట(ఒరిమిల్లకుంట), బస్టాండ్ భూములకు హద్దులు పెట్టాలన్నారు. అభివృద్ధి పనులు చేద్దామంటే ఇసుక లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయన్నారు. బెల్టు దుకాణాలు, గుడుంబా, గంజాయిలతో యువత పాడై పోతుందని అబ్కారీ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈసమావేశంలో ఎంపిపి సమ్మయ్యతో పాటు మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పెండ్యాల మమత-మనోహర్, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ప్రత్యేకాధికారి సంజీవరావు, తహశీల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి, రూప, విజయా రెడ్డి, మమత, బాసాని రవి, సర్పంచ్‌లు, సిడిపిఓ ఆర్.రాధిక, ఏపిఓ ఎన్.వెంకన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ, పశు వైద్యాధికారి డా.రాకేష్ శర్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, ఆయా శాఖల అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ శౌర్యంపై ట్రాన్స్‌కో ఫోకస్

## లక్ష్మీదేవిపేటలో 90, నర్సాపూర్‌లో 36 కేసులు

## విద్యుత్ శౌర్యానికి పాల్పడుతున్న వారిపై ఆగ్రహం

## విద్యుత్ శౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## ములుగు ఏ.డీ.ఈ ఆర్. శైలేంద్ర కుమార్

**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందుకు చేస్తున్న కృషిలో ట్రాన్స్‌కో అధికారులు తమవంతుగా పూరి ్త బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ములుగు డివిజన్ ట్రాన్స్ కో అధికారులు కృషి చేస్తున్నారు. ములుగు ఏడీఈ ఆర్. శైలేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని రెండు మేజర్ గ్రామపంచాయతీలపై దాడులు నిర్వహించారు. ఇప్పటి వరకు మునుపెన్నడు లేని విధంగా రెండు గ్రామాలలో కలిపి 126 కేసులు నమోదు చేశారు. ఇటీవల నర్సాపూర్ గ్రామంలో 36 విద్యుత్ శౌర్యం కేసులు నమోదు కాగా, బుధవారం లక్ష్మీదేవిపేట గ్రామంలో 90 కేసులు నమోదయ్యాయి. విద్యుత్ మీటర్లు ఉండి విద్యుత్ శౌర్యానికి పాల్పడుతున్న వారు కొందరైతే అసలే మీటరు కూడా లేకుండా విద్యుత్ శౌర్యానికి పాల్పడి అక్రమంగా వాడుకుంటున్న వారు మరికొందరు. విద్యుత్ శౌర్యానికి పాల ్పడుతున్న వారిపై వారు ఎంత లోడు అక్రమ వినియోగానికి పాల్పడుతున్నారో దానిపై ఏడాదికి లెక్కచేసి ఫైన్ వేయనున్నట్లు తెలిసింది. అయితే ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వారైతే తప్పకుండా మీటరు తీసుకొని 101 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చునని అధికారులు తెలిపారు. అలాగే రజక ఘాట్‌లు, నాయి బ్రహ్మణులు వారి సొసైటీల ద్వారా బిసీ కార్పోరేషన్ ద్వారా మీటరు కోసం దరఖాస్తు చేసుకోవాలని, అప్పుడు మాత్రమే మీటరు బిగిస్తామని, వారికి నెలకు 250 యూనిట్ల వరకు ఉచితంగా వాడుకోవచ్చునని అధికారులు పేర్కొంటున్నారు. అంతకు మించి ఎక్కువ యూనిట్లు కరెంటు వినియోగిస్తే బిల్లులు కట్టాల్సి ఉంటుందని వారు తెలిపారు. అక్రమ విద్యుత్ వినియోగాన్ని అరికట్టేందుకు దాడులకు పాల్పడిన వారిలో ములుగు ఏఈ సాయి క్రిష్ణ, వెంకటాపూర్ ఏఈ సురేష్, సబ్ ఇంజనీర్లు క్రాంతి, సాయి క్రిష్ణ, రాజు, సుమంత్, జ్ఞానేందర్, విద్యుత్ సిబ్బంది పాల్గ ్గన్నారు.

### విద్యుత్ శౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు... ఏడీఓ ఆర్. శైలేంద్ర కుమార్



ఎవరైనా విద్యుత్ శౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఏడీఈ ఆర్. శైలేంద్ర కుమార్ హెచ్చరించారు. విద్యుత్ శౌర్యానికి పాల ్పడుతున్న వారి ఇళ్లపై దాడులు నిర్వహిస్తున్న క్రమంలో ఆయనను ప్రభాతవార్త విలేకరి ఫోన్‌లో సంప్రదించగా స్పందించి మాట్ ్లడారు. ప్రభుత్వం వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ను సరఫరా చేస్తున్న క్రమంలో విద్యుత్‌ను కొంత మంది అక్రమంగా వాడుకోవడం సరైంది కాదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగించుకునే వారు నిబంధనల మేరకు మీటర్‌కు డిడి కట్టి మీటర్ ఏర్పాటు చేసిన తరువాతనే విద్యుత్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే వినియోగదారులు నెల నెలా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్ ్లంచాలని ఆయన కోరారు.

# టిజివో రూపకర్తకు జన్మదిన శుభాకాంక్షలు

## జిల్లాలో పలుచోట్ల సామాజిక సేవా కార్యక్రమాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన టిజివో నాయకులు

## రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు

## హన్మకొండ టిజివో అధ్యక్షులు జగన్‌మోహన్ రావు

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 16:**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపకర్త వ్యవస్తాపక చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రోహిబిషన్, ఎక్సైస్, క్రీడలు, యువజన శాఖ పర్యాటక




సాంస్కృతిక పురావాస్తు శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు హన్మకొండ జిల్లా టిజివో అధ్యక్షులు జగన్‌మోహన్ రావు అధ్యక్షతన జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సంధర్భంగా జిల్లాలో కేక్ కట్ చేసి వికలాంగులకు పండ్లు మిఠాయిలు పంపిణీ వితరన చేసిన అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, ఆర్ధిక సహాయాలు నిర్వహించారు. అనంతరం జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉధ్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఘనత మంత్రి వర్యులకే చెందుతుందని అన్నారు. ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఉధ్యోగుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశాడని ఉధ్యోగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు మరో మారు జన్మదిన సందర్బంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిజివో జనగామ జిల్లా అధ్యక్షుడు అంజద్ అలీ, హన్మకొండ జిల్లా కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, వరంగల్ కార్యదర్శి శ్రీ ఫణికుమార్, రాష్ట్ర కార్యదర్శులు కిరణ్ కుమార్, రాజేశ్ కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, నాగ నారాయణ, సబ్ రిజిస్ట్రార్ సంపత్ కుమార్, సంజీవ రెడ్డి, జీవ రత్నం, వెంకటేశ్వర రావు, ప్రసాద్ రావు, మాధవ రెడ్డి, అజహార్ షరీఫ్, రాంచందర్ రావు, రిటైర్ అధికారుల సంఘం ఉపాధ్యాక్షులు హసన్, టిజివో నాయకులు శేషు, రవిచంద్ర, సుధీర్ గౌడ్, రఘుపతి రెడ్డి, పాక శ్రీనివాస్, రవి, గులాం, ఎజ్జాని, అజారుద్దీన్, వివిద శాఖల ఉధ్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు**

**మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన**

**జిల్లాలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నాం**

**తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ దేశాయిపేటలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు ముస్లిం మత పెద్దలు, మైనారిటి నాయకులు, కార్పొరేటర్లు అధికారులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పాఠశాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ రెసిడెన్షియల్ విద్యా విధానం తీసుకొచ్చిన తర్వాత సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేదలకు విద్యా అవకాశాలు పెరిగాయని తల్లిదండ్రులపై భారం పడకుండా కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు అద్భుత విజయాలను సాధిస్తున్నారని దేశంలోని ప్రఖ్యాత యూనివర్సిటీలలో సీట్లు సాధిస్తున్నారని, నీట్, ఐఐటి వంటి అనేక పోటీ పరీక్షలలో మంచి ఉత్తీర్ణతను సాధిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో కేవలం 10 మైనారిటీ పాఠశాలలు ఉన్నాయని నేడు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన తరువాత 270 పైగా మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నామని అలాగే తూర్పు నియోజకవర్గంలో 7 గురుకులాలు, 2 డిగ్రీ కాలేజీలు నెలకొల్పుకున్నామని పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏండ్లు గడుస్తున్నా వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధిని నోచుకోలేదని గత పాలకులు హయాంలో మాటలు కోటలుదాటాయి కానీ చేతుల గడపదాటలేదన్నారు. ఇన్నేండ్లు పాలించిన నాయకులు ఈ నియోజకవర్గంలోని పేదల అవసరాలకు వాడుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. నిరుపేదరికం నుండి ఎదిగిన తనకి పేదోళ్ల కష్టాలు ఏంటో తెలుసునని అలాంటి ఇబ్బందులు పేద కుటుంబాలకు రావద్దనే తాపత్రయంతోనే నిద్రాహారాలు మాని నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు కావటి కవిత రాజుయాదవ్, సురేష్‌జోషి, పుర్ఖాన్, ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మైనార్టీ మత పెద్దలు, ప్రభుత్వ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రేటర్ వరంగల్ కంప్యూటర్ అసోసియేషన్ ఎన్నిక



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 16:**

గ్రేటర్ వరంగల్‌లో ఉన్న కంప్యూటర్ షాప్ యజమానుల అసోషియేషన్ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. సంభందిత ఎన్నికల అధికారి నూతన కమిటి అధ్యక్షునిగా ఇంద్రనీల్ బట్, ఉఫాధ్యాక్షునిగా నరేశ్, ప్రధాన కార్యదర్శిగా గుడిమల్ల రామారావు, కోశాధికారిగా శ్రీనివాసు, కమిటి సభ్యులును ఏకగ్రీంవంగా ప్రకటించారు. ఈ సంధర్బంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ గత కమిటి సభ్యులు కరోన కాలంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని అదే బాటలో నూతన కమిటి సడుస్తుందని అన్నారు. రానున్న రోజల్లో కంప్యూటర్ యజమానులకు ఎలాంటి ఆటంకాలు కలిగినా కమిటి అందుబాటులే ఉంటుందని అవసరమైన సహాయ సహాకారాలు అంధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శైలేంధ్ర, రమేశ్, రాజు, నాగరాజు, ఫయాజ్, మాసూమ్, తదితర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగు దేశం పలకరించాలి

**తెలుగు తమ్ముళ్లు కార్యోన్ముకులై పని చేయాలి**

**టిడిపికి పూర్వ వైభవం తీసుకు రావాలి**

**పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య**

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 16:**

తెలుగుదేశాన్ని రాష్టంలో గడప గడపకు తీసుకు వెల్లే భాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త కార్యోన్ముకులై పని చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పిలుపు నిచ్చారు. గురువారం వరంగల్ తూర్పులోని ఓ ప్రైవేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ పార్లమెంటరీ టిడిపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఇంటింటికి తెలుగుదేశాన్ని తీసుకు వెల్లే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజక వర్గంలోని అసెంబ్లీ కోఆర్డినేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ ప్రతిస్టకు పురోగతికి కృషి చేయాలని అన్నారు. వార్డు గ్రామ మండల డివిజన్ మిన్సిపాలిటీ కార్పోరేషన్ స్థాయిలో పార్టీ సభ్యత్వాలను చేసేందుకు ప్రణాలికలను సిద్ధం చేసుకుని పూర్తి చేయాలని అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం చిరశ్మరణీయంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి కృషి చేసిందని ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. రాష్టంలో అధికార పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా విఫలం అయ్యిందని అధికార పార్టీ వైఫల్యాలను ఎండ గడుతూ టిడిపి పూర్వ వైభవానికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశాన్ని అధికారం వైపు నడిపించే గురుతర భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సంధర్బంగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు రవిందర్, గట్టు ప్రసాద్ బాబు, గన్నోజు శ్రీనివాసా చారి, యండి రహీమ్, చాడ మరియ, హన్మకొండ సాంబయ్య, విధ్యాసాగర్, నాగవెల్లి సురేశ్, ముంజ వెంకట్రాజం, బైరపాక ప్రభాకర్, నల్లకుంట రవి కుమార్, కాగితాల జయశంకర్, వల్లెపు శ్రీనివాస్, ఈశ్వర చారి, చిధరాల రామన్న, రేగుల సదయ్య, హరిదాన్యం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 16:**

మండల కేంద్రంలోని వంగర బాలికల గురుకులాలో ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తు కోరడమైనదని 2023.24 విధ్యా సంవత్సరంకు గాను పదవ తరగతి పరీక్ష రాసిన బాలికలకు ఇంటర్లో ఎంపిసిలో 40 సీట్లు బైపిసిలో 40 సీట్లు ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విధ్యార్థులకు ఎంపిక జరుగుతుందని ధరికాస్తులు ఆన్‌లైన్‌లో కోరడం జరిగిందని ఈ నెల 31 చివరి గడువు అని ప్రవేశ పరీక్ష మే6న నిర్వహించ బడునని ప్రిన్సిపాల్ తెలిపారు.






# తెలంగాణ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం అయ్యింది

**మిషన్ భగీరథ నిర్మాణంలో లీకులమయం**

**టి.ఎస్.పిఎస్.సి ఎగ్జామ్స్‌ల్లో లీకేజీలు**

**రాష్టంలో యువత భవిష్యత్తుకు కరువైన భద్రత**

**కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మరళీధర్ రావు**



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 16:**

తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ వన్ గ్రూప్ టూ టిఎస్ఆర్‌జెసి టి.ఎస్.పిఎస్.సి ఎగ్జామ్స్‌లతో పాటు మిషన్ భగీరథ నిర్మాణాల్లో కూడా లీకేజీలు తప్పడం లేదని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. గురువారం వరంగల్ తూర్పులోని 32వ డివిజన్‌లో డివిజన్ భాధ్యులు నాగమల్ల సంధీప్, నిఖిల్, రంజిత్, శివరాజ్‌ల ఆధ్వర్యంలో సాకరాసి కుంట. కరీమాబాద్, ఉర్సుగుట్ట, నాగమయ్య తోట, భీరన్నకుంట గాంధీనగర్ నుంచి జోడోయాత్రను ప్రారంభించారు. టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట స్థాయిలో ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానిక డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట ప్రభుత్వం విద్యా వైద్యం అభివృద్ధి తోపాటు అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కోడెం శివకృష్ణ, కత్తెర శాల శ్రీధర్, కూచన రవిందర్, సందెల లాజర్, బత్తుల వినోధ్, తూర్పు నియోజక వర్గ ప్రజలు కాలనివాసులు నాయకులు,కార్యర్తలు,కొండా అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట ప్రభుత్వాలు సంక్షమ పథకాలు అందివ్వాలి

**కార్మికులకు బైకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి**

**రాష్ట అధ్యక్షులు కామల్ల ఐలన్న**

**మాముసూర్ ప్రభాతవార్త మార్చి 16:**

కేంద్ర రాష్ట ప్రభుత్వాలు కార్మికులను విస్మరించకుండా సంక్షేమ పధకాలు అందివ్వాలని బిఎన్ఆర్ఎస్‌కెఎస్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న డిమాండ్ చేవారు. గురువారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హన్మకొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్యికులను తమ స్వీయలాభం కోసం వాడుకుని అనంతరం కార్మికులను విస్మరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కార్మికులను పట్టించుకుని సంక్షేమ పధకాలను అందేల కార్మిక వ్యతిరేక చట్టాలను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట ప్రభుత్వాలు వెంటనే కార్మికులకు లక్ష బైకులు పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేనిచో కార్మికు లోకం ఏకమై ప్రభుత్వాలను నిలధీస్తుందని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన తిరిగి కార్మికులను ఏకతాటిపైకి తీసుకు వచ్చి జిల్లా కమిటీలు మేయాలని ఈనెల 26,27 తేదీల్లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని జిల్లా కమిటి భాధ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదర్శి పంకెర్ల కుమార్ స్వామి, రాష్ట ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, జిల్లా అధ్యక్షులు మూల వీర నర్సింహులు, ఎండి.అజీమొద్దీన్, జిల్లా కోశాధికారి పల్లపు అంకవరావు, జిల్లా ఉఫాధ్యాక్షులు బొంకూరి ఐలన్న, జిల్లా ప్రచార కార్యదర్శులు బుర్రి రాజేందర్, జెరిపోతుల బిక్షపతి, వెంకన్న, ఐలన్న, సదన్ రావు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ రాజీనామా చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

**జనగామ టౌన్, మార్చి16 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్‌టీసీ చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి అనిత రామచంద్రన్ రాజీనామా నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని నిరసిస్తూ గురువారం పెద్దఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులు విద్యార్థుల మధ్య కొద్దిసేపు తోపులాట జరగడంతో ఉద్రిక్తత ఏర్పడింది. అనంతరం విద్యార్థులు పెద్దఎత్తున చౌరస్తాలో జాతీయ రహదారికి అడ్డంగా రాస్తారోకోతోపాటు ధర్నా నిర్వహించారు. దీంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈసందర్భంగా జరిగిన ధర్నాలో ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ



నిరుద్యోగ యువకులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని, బతుకులు బాగుపడుతాయని ఆశతో తెలంగాణ ఉద్యమం కొనసాగించి అనేక లాఠీదెబ్బలు తిని కేసులు భరించి కొట్లాడి సాధించుకున్నారన్నారు. కానీ ఈరోజు నియామకం వారు నిర్వహించాల్సిన బాధ్యతగల టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు అమ్ముకునే దౌర్భాగ్యమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్‌వన్ పేపర్ లీకేజీ జరిగినా రాష్ట్ర సీఎం స్పందించకపోవడం నిరుద్యోగుల దౌర్భాగ్యం అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు శాపంగా మారిందని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి దానివెనుకున్న ప్రభుత్వ పెద్దలు, అధికారులను అరెస్టు చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, సెక్రటరీలను వెంటనే తొలగించాలని, ఎన్ని పరీక్షల పేపర్లు లీకేజీ చేశారో ఆయా పరీక్షలు మొత్తం రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నపత్రాలు లీక్‌చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట హృతిక్‌సాయి, శివ, పట్టణ కార్యదర్శి మొటికె ఉమేష్, అరవింద్, వంశీ, నవీన్, నరేష్, భాను, కర్ణాకర్ పాల్గొన్నారు.

# వెల్దండలో లబ్ధిదారులఎంపికపై విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు వినతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
నర్మెట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రజాప్రతినిధులు అధికారులు అనర్హులకు ఇండ్లకేటాయింపు చేస్తున్నారని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. గురువారం రోజున సీపీఎం ఆధ్వర్యంలో వెల్దండ గ్రామ అర్హులైన ఇండ్లులేని నిరుపేదలతో కలిసి జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా విజేందర్ మాట్లాడుతూ వెల్దండ గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలకు కాకుండా వ్యవసాయ భూములు, ట్రాక్టర్లు కలిగిన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించడం దారుణం అన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ నిబంధన ప్రకారం జరగలేదన్నారు. నిబంధనను ఉల్లంఘించి గ్రామసభ జరిపారని అందులో అర్హతలేని వారిని లబ్ధిదారులుగా గుర్తించారన్నారు. ఇప్పటికైనా అధికారులు అనర్హులతో కూడిన జాబితాను రద్దుచేసి మళ్లీ రీ సర్వే నిర్వహించి నిజమైన అర్హుల జాబితాను ప్రకటించాలని దాని తరువాతనే డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ నిర్వహించాలని వారు కలెక్టర్‌ను కోరారు. నర్మెట మండల తహసీల్దారన శ్రీనివాస్ బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులకు తొత్తుగా మారి ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్ వద్ద అనర్హులకు ఇండ్లపట్టాలు ఇండ్ల తాళాలు ఇవ్వడం అధికార దుర్వినియోగానికి పాల్పడడమేనన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన నర్మెట తహసీల్దార్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో లబ్ధిదారులు రాధిక, కొమురయ్య, సావిత్రి, అనిత, ఎల్లమ్మ, కళావతి, సత్తయ్య, రవి పాల్గొన్నారు.

# టిన్నర్ కెమికల్ కంపెనీముందు గ్రామస్తుల ఆందోళన



**రఘునాథపల్లి, మార్చి16 ప్రభాతవార్త :**
మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో తారా టిన్నర్ కెమికల్ ఇండస్ట్రీస్ ముందు గురువారం పెద్దఎత్తున గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిన్నర్ కెమికల్ కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్‌చేశారు. గతంలో కంపెనీ నుంచి రసాయనాల ముడి చమురు నుంచి వెలువడే విషవాయువు వల్ల గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడ్డామని వారు తెలిపారు. అదేవిధంగా కెమికల్ కంపెనీ పక్కనే ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు అందులోనుంచి వెలువడే విషకాలుష్యం వల్ల అనారోగ్యం పాలయ్యారని వారన్నారు. కంపెనీ చుట్టు పక్కల అరకిలోమీటరు దూరం వరకు ఉన్న వ్యవసాయ పంట భూములలో పంటలు పండకుండా బోరుబావుల నీరు తాగడానికి కూడా వీలులేకుండా పోయిందని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే గ్రామస్తులంతా కలిసి అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఖిలాషాపురం సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, జిట్టే వీరస్వామి, కావటి యాదగిరి, యామంకి సుధాకర్, పెంతల మైపాల్, అల్లపు నరసయ్య, శివరాత్రి యాదగిరి, సిద్దులు, పెంతల చంద్రయ్య, కత్తిపద్మ, జిట్టె శోభ, గాదెకల్పన, ఎండి. ఫెరోస్, అజీస్, బాల్నెరవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**రఘునాథపల్లి, మార్చి16 ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి 20లక్షలతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందని తెలిపారు. ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీకి 30గుంటల స్థలాన్ని ఇచ్చిన దాత రంగరాజు రంగారావును ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఈవో హాషీం, డాక్టర్ శ్రీతేజ, ఇన్‌చార్జి పీఆర్ ఏఈ సతీష్, సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ గూడెల్లి శిరీష సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డుసభ్యులు శ్రీనివాస్, మదార్, సత్యలక్ష్మి, మంజుల, శిరీష, అలీ, హుస్సేన్ బీ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# పేపర్ లీకేజీపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తక్షణమే టీఎస్‌పీఎస్‌సీ కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలని, సిట్‌తో కాకుండా సీబీసీఐడీతో విచారణ జరిపించాలని డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిలు దూసరి నాగరాజు, ధర్మభిక్షం డిమాండ్‌చేశారు. పేపర్ లీకేజీపై చైర్మన్ కార్యదర్శి కమిషన్ సభ్యుల బాధ్యత రాహిత్యాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ కార్యాలయ అడిషనల్ ఏవో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిలు దూసరి నాగరాజు, ధర్మభిక్షం మాట్లాడుతూ పేపర్ లీకేజీ వ్యవహారంపై కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలని బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పేపర్ లీకేజీపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఇతర సెక్షన్‌లో డ్యూటీ చేసే వ్యక్తులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో యూజర్‌ఐడీ పాస్వర్డ్ వారి చేతికి ఎలా వచ్చాయో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పులిదిండి ప్రవీణ్‌కుమార్, నెట్వర్క్ మేనేజర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డిల పాత్రపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలన్నారు. ప్రస్తుత కమిషన్ రద్దు చేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం చేయకపోతే దశలవారీగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వలబోజు కల్యాణ్, మారేడి వినోద్, సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ భాషభాక విష్ణుపంతులు సురేష్ గుర్రం శశిధర్, ఒల్లాల భాను పాల్గొన్నారు.

# లక్ష్యం చేరేవిధంగా సిబ్బంది పనిచేయాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్**



**జనగామ టౌన్, మార్చి16 ప్రభాతవార్త :**
పన్నుల రూపంలో వచ్చే ఆదాయం కేటాయించిన లక్ష్యం చేరే విధంగా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అధనయక్షతన జనగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ పురపాలక సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని, ఈ ఆర్థికసంవత్సరం మార్చినెలలో పట్టణ పరిధిలోని నల్ల పన్నులు, ఇంటిపన్నులు, ట్రేడ్‌లైసెన్స్ తదితర పన్నుల రూపంలో వచ్చే ఆదాయం కేటాయించిన లక్ష్యాంను చేరే విధంగా సిబ్బంది పనిచేయాలని అన్నారు. నగరంలోని నర్సరీలు, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల పన్నులు, వైకుంఠధామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పట్టణ సుందరీకరణ పనులు, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్‌సిస్టమ్, అంతర్గత రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం చిన్నపట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. అందులో భాగంగానే పురపాలక సంఘాల బలోపేతానికి అనేక నిధులు కేటాయిస్తు అభివృద్ధి పనులను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. పట్టణంలో సానిటేషన్ క్రమం తప్పకుండా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో పురపాలక సంఘం కమిషనర్ రజిత, డీఈ చంద్రమౌళి, టీపీవో వీరస్వామి, ఏఈ మహిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి

జనగామ, మార్చి16 ప్రభాతవార్త : జనగామ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధనయక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్తా మాట్లాడుతూ మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు భరించలేక తెలుగు వారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన వ్యక్తి అమరజీవి పొట్టిశ్రీరాములు అని ఈరోజు తెలంగాణ రాష్ట్రం కూడా ఆయన ఆదర్శంగా తీసుకొని పోరాడమని కేసీఆర్ అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్, అవోపా జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు పజ్జూరి జయహరి, పట్టణ అధ్యక్షులు అరుగుల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి జైన రమేష్, సభ్యులు బెలిదె శ్రీధర్, గొడిశాల శివరామకృష్ణ, అయిత శ్రీనివాస్, తడకమల్ల నరసింహారావు, బెలిదే శ్రీధర్‌గుప్తా, ఎర్రం ప్రసాద్, గట్టు రాధాకిషన్ పాల్గొన్నారు.




# ఓపా సంఘం అధ్యక్షునిగా కొడదల యాదయ్య

కొడకండ్ల, మార్చి16 ప్రభాతవార్త : మండలకేంద్రానికి చెందిన కొడిదల యాదయ్యను వడ్డెర అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు శివరాత్రి రాజయ్య ఆదేశాలు జారీచేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వడ్డెర మహాసభ ఎన్నికల కార్యక్రమంలో హాజరైన సభ్యులు యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా యాదయ్య మాట్లాడుతూ సమాజంలో వడ్డెర కులాన్ని ఉన్ననత కులాలు చులకనగా చూస్తు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒడ్డె రలకు ప్రత్యేక చట్టం అమలులోకి తెచ్చి ఆ చట్టం ద్వారా నాన్‌బెయిల బుల్ అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఒడ్డెరలను బీసీల నుంచి ఎస్సీ,ఎస్టీలకు మార్చాలని ఆయన కోరారు. ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఉచిత విద్య, వైద్యం, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాత్రి వెంకన్న, కుంచం వెంకన్న,

## చౌడారంలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన మార్కెట్ చైర్మన్ సిద్దిలింగం



జనగామ రూరల్, మార్చి16 ప్రభాతవార్త : జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం గురువారం మండలంలోని చౌడారం గ్రామ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా స్థానికంగా ఉన్న హనుమాన్ స్వాములు అందరి సమక్షంలో చైర్మన్ సిద్దిలింగంను శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా వారు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, ఉన్నతస్థానాలను అధిరోహించాలని వారు కోరారు.

## డా.బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో దళిత ప్రజా సంఘాలకు ప్రాముఖ్యతను ఇవ్వాలని తడుగుల విజయ్ అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, దళితరత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీరప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ నర్సంపేట పట్టణ మోడల్ సిటీలో భాగంగా ఇప్పుడు ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తూ కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. అన్న పత్రికా ప్రకటనలను నిరసిస్తూ దళిత బహుజన వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వారి అభిప్రాయ సేకరణ లేకుండా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించరాదని అభిప్రాయపడ్డారు. అనంతరం నర్సంపేట మున్సిపల్ కమీషనర్‌ని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ మెమోరాండం అందించారు. మున్సిపల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్రం నిర్లక్ష్యం



చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ చేయడంపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ మాదిగ అన్నారు. కేంద్రం విధానాన్ని నిరసిస్తూ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన పాదయాత్ర గురువారం చెన్నారావుపేట మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామన్న కేంద్రం మాట మార్చిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే అన్ని కులాలకు సముచిత న్యాయం కలుగుతుందన్నారు. వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కన్వీనర్ ఇనుముల పూర్ణయ్య, మండల నాయకులు జన్ను రవి, రమేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పారా బ్యాడ్మింటన్‌లో సత్తాచాటిన రాజు

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త



పారా బ్యాడ్మింటన్ పోటీల్లో చెన్నారావుపేట గ్రామానికి చెందిన కోరె రాజు మరోసారి సత్తా చాటారు. స్థానిక కట్టయ్యపల్లికి చెందిన కోరె రాజు ఎస్ఎస్‌బిలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవలే ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో స్టేట్ వీల్ చైర్ పారా బ్యాడ్మింటన్ వికలాంగుల చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న రాజు ప్రతిభను చాటుకొని సిల్వర్ మెడల్ సాధించారు. అంతేగాక ఈ నెల 22 నుండి 26 వరకు లక్నోలో జరిగే నేషనల్ పారా బ్యాడ్మింటన్‌షిప్‌కు ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతంలో యువకుడు పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల మిత్రులు బొనగాల శివ, వీరన్న, అడప సురేష్, ననుమాస అనిల్, ప్రసన్న, కుమారస్వామిలు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

## బీజేపీ నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్‌గా పులిశ్రావణ్‌కుమార్



జఫర్‌గడ్, మార్చి16 ప్రభాతవార్త : బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్‌గా జఫర్‌గడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికిచెందిన పులి శ్రావణ్‌కుమార్‌గౌడ్‌ను నియమించడం జరిగిందని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ పెద్దగోని రాజుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా పులి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్‌గా నియమించినందుకు గాను జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ పెద్దగోని రాజుగౌడ్, అలాగే తన నియామకానికి సహకరించినటువంటి వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం మేరకు ఎప్పుడు గ్రామగ్రామాన పార్టీకోసం కృషి చేస్తానని తెలిపారు.

## క్షతగాత్రులకు సాయం అందించిన ఎమ్మెల్యే



చిల్పూర్, మార్చి16 ప్రభాతవార్త : రోడ్డుప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మానవత్వాన్ని చాటుతూ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సాయం చేసిన సంఘటన గురువారం జరిగింది. అధికారిక కార్యక్రమాలు ముగించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి హన్మకొండకు వెళ్తున్న క్రమంలో చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల వద్ద గల రెడ్డి దాబా సమీపాన రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయాలపాలై నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని గమనించిన ఎమ్మెల్యే తన వాహనం నిలిపి ప్రమాదంలో గాయపడిన వారివద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా 108కు ఫోన్‌చేసి అంబులెన్స్ వచ్చిన తరువాత నలుగురు క్షతగాత్రులను అక్కడున్న బాటసారులతో కలిసి ఎమ్మెల్యే వారిని హన్మకొండ ఆస్పత్రికి తరలించారు.

## విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

ఏఈ ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో సంబంధిత విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని అక్కల్‌చెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ డిమాండ్ చేశారు. ఏఈ పరీక్ష కోసం సుమారు 55వేల మంది నిరుద్యోగ యువత పరీక్ష రాస్తే అధికారులు, శాఖ మంత్రి తప్పిదం వలన యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే 2014 తరువాత వచ్చిన ఏఈ నోటిఫికేషన్ వలన కొంత మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని గంపెడు ఆశతో పరీక్ష రాస్తే విద్యాశాఖ మంత్రి, అధికారుల నిర్లక్ష్యం వలన పేపర్ లీకేజీ అవడం పరీక్ష రద్దు అవడం జరిగింది. ఈ వ్యవహారానికి కారణమైన ఏ ఒక్క అధికారిని కూడా వదలకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అవినీతికి వ్యతిరేఖంగా విద్యార్థులు ఉద్యమించాలి

మొగుళ్లపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

యువత, విద్యార్థులు అవినీతికి వ్యతిరేఖంగా ఉద్యమించాలని తహశీల్దార్ పి.సుమన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సహ చట్టం రక్షణ వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు సంబంధించిన విజేతలకు బహుమతులను అందజేశారు.

-ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం : మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న జి.రాజయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక కాగా తహశీల్దార్ సుమన్, ఆర్టీఐ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మండల యుగంధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కమలాపురం విజేందర్, నేరెల్ల కాసిడి తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి పెద్దిరెడ్డి రాజు, ఉపాధ్యాయుడు వెంకన్న, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం..

మొగుళ్లపల్లి, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని పర్లపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జోరుక ప్రేమలత, మండల వైద్యాధికారి నాగరాణి, రైతు సమన్వయ కమిటీ జిల్లా డైరెక్టర్ దండ వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రుల్లో జోరుగా అక్రమ ఇసుక రవాణా

-నవాబుపేట కేంద్రంగా నడుస్తున్న అక్రమ రవాణా

-ఫ్లయాస్ ఇండస్ట్రీల్లో నిండుతున్న నిలువలు

-చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చిట్యాల, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట చలి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా నిత్యం కొనసాగుతుంది. ఎలాంటి పర్మిట్లు లేకుండా అర్ధరాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండడంతో మండల ప్రజలు నివ్వెరపోతున్నారు. కాల్వపల్లి, వెంచరామి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారు. అయితే నవాబుపేట కేంద్రంగా తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంలో అటు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించడం లేదని ఆరోపిస్తున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారని మండిపడుతున్నారు. ప్రధానంగా స్మగ్లర్లు మండలంలోని ఫ్లయాస్ ఇండస్ట్రీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నవాబుపేట నుండి కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

చిట్యాల, మార్చి 16, ప్రభాతవార్త



కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, బిజెపి పాలిత రాష్ట్రాలలో సైతం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని జడలపేట గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మానస, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, భావుసింగ్‌పల్లి సర్పంచ్ దామరబోయిన నారాయణ రావు, నాయకులు పిట్ట సురేష్, శ్రీనివాస్, వైద్యులు మహేశ్వరి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలి

-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల, మార్చి 16, ప్రభాతవార్త

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దావు వినోద అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరయ్యారు. సమావేశంలో వ్యవసాయ, విద్య, ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ, ఐసిడిఎస్, మత్స్యశాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఈజిఎస్ లాంటి పలు శాఖల పనితీరు, ప్రగతి నివేదికలపై చర్చించారు. అనంతరం ముఖ్య అతిథి జడ్పీటీసీ సాగర్ మాట్లాడారు. వేసవికాలం సమీపించినందున నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్తు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వేసవిలో కూలీలకు విధిగా వంద రోజుల పాటు ఉపాధి పనులు కల్పించాలని తెలిపారు. భావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన చెంచుల భూములను కొంతమంది అక్రమంగా పట్టాలు చేసుకున్నారని, పట్టాలను తొలగించి చెంచుల భూములను వారికి అప్పగించాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. మండల అధికారులు సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కరించాలని జడ్పీటీసీ ఆదేశించారు. సమావేశంలో తాసీల్దార్ సమ్మయ్య, ఎంపిడిఓ రామయ్య, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, అధికారులు రఘుపతి, అలీమ్, హమతి, రవి కుమార్, అనిల్ కుమార్, సునీల్, లలిత, జయప్రద, ఎంపిటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## బాంబుల గడ్డ వద్ద రోడ్డు ప్రమాదం

భూపాలపల్లి రూరల్, మార్చి 16, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కొమ్ము సుధాకర్(32) లారీ డ్రైవర్‌గా భూపాలపల్లిలో పని చేస్తున్నాడు. డ్యూటీ నిమిత్తం గురువారం సాయంత్రం వర్షం తగ్గాక ఇంటి నుండి బయలు దేరి డ్యూటీకి వెళ్తుండగా మార్గమధ్యలో భూపాలపల్లి పట్టణంలోని బాంబుల గడ్డ వద్ద అతడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిసింది. కాగా ఈసంఘటనతో నాగారం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

# రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ, మార్చి 16, ప్రభాతవార్త



రాబోయే రోజుల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదలకు వెన్నంటి ఉంటుందని హత్ సే హత్ జోడ యాత్రలో భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రేగొండ మండలం నుండి గోరి కొత్తపల్లి, నిజాంపల్లి, గాంధీనగర్, వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట గ్రామాలలో యాత్ర కొనసాగిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన సమస్య అయినా భూసమస్యలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుటోజు కిష్టయ్య, సూరం వీరేంద్ర, నిజాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ రాజు, కనకం రమేష్, పత్తి తిరుపతి, బానోతు రవీందర్, మేకల భిక్షపతి, గండి తిరుపతి, ముడతనపల్లి శంకరయ్య, నాగపూర్ శంకర్, గూడ నరేష్, బొమ్మకంటి రవి, సందేల మధూకర్, నాంఢ్రే రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్ముకొస్తున్న గాలివానలు

-రెండురోజులుగా చల్లబడుతున్న వాతావరణం -మామిడి రైతుల్లో మొదలైన ఆందోళన-ప్రతియేటా అకాల వర్షాలతో ఇబ్బందులే

మహబూబాబాద్ రూరల్,మార్చి16,(ప్రభాతవార్త): గత రెండురోజులుగా ఇతర ప్రాంతాలల్లో ఈదురుగాలులతో అకాల వర్షాలు కురువడం, మహబూబాబాద్ ప్రాంతంలో వాతావరణం చల్లబడుతూ చల్లటి గాలులు వీస్తుండడం వలన మామిడి రైతులలో ఆందోళన మొదలైంది. ప్రతియేటా అకాలవర్షాలతో ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మామిడితోటకు పూత,కాత ఉండేవిధంగా రకరకాల మందులు పిచికారి చేసి కంటికిరెప్పలా కాపాడుకుంటూ ప్రతి చెట్టుకు వారినికి ఒకసారి నీళ్లు పోస్తూ కాపాడుకోవడం జరుగుతుందని తీరా చెతికొచ్చే సమయంలో అకాల వర్షాలకు పూత,కాత నెలపాలుకావడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక అనేక ఇబ్బందులు పడకతప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



మరికొన్ని ప్రాంతాలలో రైతులు వారికి సంబందించిన మామిడితోటలను తొటి కౌలురైతులకు ఎకరాల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఆ సమయంలో కౌలురైతు తోట యజమానికి ఒప్పందం ప్రకారం పూర్తిస్థాయిలో చెల్లించిన తర్వాత ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతివైపరిత్యాల కారణంగా గాలులు, అకాల వర్షాలు రావడంతో కౌలురైతులకు కూడా కష్టాలు తప్పడంలేదు. ప్రభుత్వం కూడా ఇలాంటి సమయంలో అధికారుల ద్వారా అంచనాలు వేసి పంటనష్టపరిహారం ఇస్తారంటే అధికూడా ఇవ్వకపోవడం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకపోయి అనేకమంది మామిడి కౌలురైతులతోపాటు మామిడితోట యజమాన్యం కూడా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఇతర ప్రాంతాలల్లో అనేకం ఉన్నాయి. ఏది ఏమైనా ప్రకృతి వైపరిత్యాల కారణంగా మామిడి రైతులతోపాటు కౌలురైతులకు ఇది ఒక శాపం అని చెప్పవచ్చు. ఇలాంటి సమయంలో అధికారులు పూర్తిస్థాయిలో అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు ఇస్తే బాగుంటుందని యాసంగి వరిసాగు పంట కూడా ఇలాంటి అకాలవర్షాల సమయంలో కోతకొస్తే అధికూడా పూర్తిస్థాయిలో నెలమట్టం అవుతుందని దీంతో రైతుకు తీరనినష్టం వాటిల్లకతప్పదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వసతిగృహాలల్లో శుభ్రత పాటించాలి

### -రెడ్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీవో

మహబూబాబాద్ రూరల్,మార్చి16,(ప్రభాతవార్త): ప్రభుత్వ వసతిగృహాలలో శుభ్రతపాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇతర పౌష్టిక ఆహార పదార్ధాలను ఇవ్వాలని మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి కొమురయ్య తెలిపారు. గురువారం మండలంలోని రెడ్యాల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను తహశీల్దారు నాగభవానితో కలసి పరిశీలించారు. అనంతరం



వసతిగృహాలల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతిగదిని శుభ్రపరిచి విద్యార్థు లను క్రమశిక్షణతో ఉండేవిధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, ప్రతివిద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యలో విజయం సాదించాలని కోరారు. అలాగే వసతిగృహాలలో ఉన్న వంటసామాగ్రి గదులతోపాటు మంచినీరు అందించే ప్రదేశాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఈ విద్యాసంవత్సరంలో పదోవతరగతి విద్యార్థులు ముందంజలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వీరాసింగ్, ఉపాధ్యాయులు బి.వెంకన్న, కాంతారావు, సత్తార్, డి.మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షలు

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త): మహబూబాబాద్ జిల్లా అంతటా ఇంటర్మీడియెట్ పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణరావు తెలిపారు. గురువారం మాట్లాడుతూ.. ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షల్లో మొత్తం అభ్యర్థులు 5328కి గాను 4973మంది విద్యార్థులు హాజరయ్యారని, 355మంది విద్యార్థులు గైర్హజరయ్యారని, 93.3శాతి మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చెయొద్దు

మరిపెడ,మార్చి16,(ప్రభాతవార్త): జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని వ్యవసాయ కార్మికసంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వెంకట్‌నాయక్‌తండాలో జరుగుతున్న జాతీయ ఉపాధిహామి పనులను పరిశీలించి మాట్లాడారు. కేంద్రబడ్జెట్‌లో ఉపాధిహామి పథకానికి 30వేల కోట్ల నిధులను తగ్గించడం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. ఈ పథకానికి రూ.200కోట్ల నిధులు కేటాయించి ప్రతి కుటుంబానికి 200రోజుల పనిదినాలను కల్పించాలని కోరారు. నేడు జిల్లాకేంద్రంలో జరిగే జనచైతన్యయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ,సుజాత,లాల్య,రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

మరిపెడ,మార్చి16,(ప్రభాతవార్త): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పెంచాలని ఎంపిడివో ధన్‌సింగ్ గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండలంలోని చింతలగడ్డ గ్రామపంచాయతీ నర్సరీలను పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు చేసి మాట్లాడారు. ప్రతి మొక్క 3,4ఫీట్లు ఉండేలా పెంచాలన్నారు. వేసవిలో ఎండలు విపరీతంగా కొడుతున్నందున మొక్కలచుట్టూ గడ్డితీయకుండా రోజు విడిచి రోజు నీరు పోయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీరామకృష్ణ తదితరులు ఉన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త): ఇంటర్మీడియెట్ పరీక్షల్లో భాగంగా మున్సిపాలిటి పరిధిలో పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. గురువారం స్థానిక ఎస్‌వి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ద్వితీయసంవత్సర వార్షిక పరీక్షలను ఆకస్మికంగా సందర్శించి నిర్వహణతీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు సరిపడా బెంచీలు ఉన్నాయా, త్రాగునీరు, ఫ్యాన్‌లు తదితర మౌళిక వసతులు కల్పిస్తున్నారని అని విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ సజావుగా జరుగుతుందని ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు.

## గాలిదుమారానికి నెలకొరిగిన వృక్షాలు

డోర్నకల్,మార్చి16,(ప్రభాతవార్త): గత రెండు రోజుల నుండి వాతావరణం పూర్తిస్థాయిలో చల్లబడగా దానిలో భాగంగా గురువారం సాయంత్రం గాలివానతో కూడిన రాళ్లవాన కురువడంతో మున్సిపాలిటి పరిధిలోని మున్నేరువాగు శివాలయం ప్రాంతంలోని డోర్నకల్-మహబూబాబాద్ ప్రధానరహదారిపై నెలకొరిగాయి. దీంతో ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. అకాలంగా వస్తున్న గాలివానలకు చెట్లతోపాటు రైతులు సాగుచేసిన పంట,మామిడితోటలు కూడా పూర్తిగా నెలమట్టం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## దశలవారిగా అభివృద్ధి పనులు



మహబూబాబాద్ రూరల్,మార్చి16,(ప్రభాతవార్త): గత ఎన్నికల్లో ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించడం జరిగిందని ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని దశలవారిగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ పంజాల యాకసాయిలు తెలిపారు. గురువారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో మహాత్మగాంధీ ఉపాధిహామి పథకం ద్వారా మంజూరైన నిధులతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్, ఫీల్డ్‌అసిస్టెంట్ ఉమారాణి, బీఆర్‌ఎస్ గ్రామఅధ్యక్షుడు కొమురెల్లి, వార్డు సభ్యులు ఉన్నారు.

## జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి16,(ప్రభాతవార్త): దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తూ పరిపాలన సాగిస్తున్నారని ఐఫ్‌టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కోటేష్, హలావత్‌లింగ్యానాయక్‌లు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని బట్టుఅంజయ్యస్మారకభవన్‌లో ఈ నెల 19న జరిగే ఐఎఫ్‌టియు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జబ్బార్, సయ్యద్ నిజాముద్దీన్, లక్ష్మయ్య, కృష్ణ,సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సిబ్బంది శ్రమదోపిడి చేస్తున్న ప్రభుత్వం



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి16,(ప్రభాతవార్త): ఐకెపి వివఏలను సెర్ప్ ఉద్యోగులకు గుర్తించి వేతనాన్ని పెంచాలని సీపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఎదుట సీఐటియు ఆధ్వర్యంలో ఐకెపి,వివోఏల, సెర్ప్ ఉద్యోగుల పనికిదగ్గ వేతనం అమలు చేయాలని కోరుతూ ఆందోళన చెపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సిబ్బందిని ఉద్యోగులకు గుర్తించి వారికి కనీసవేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, ఐకెపి వివోఏ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, మౌనిక, కృష్ణవేణి, శ్రీలత,పురుషోత్తం, లలిత,పవన్, వినోద, ఉమ, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

### కంటికి రెప్పలా కాపాడుకుంటా

నెల్లికుదురు, మార్చి 16, ప్రభాతవార్త



పార్టీకి కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కపాడుకుంటానని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో బిఅర్ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... .ముఖ్యమంత్రి కేసిఅర్ తెలంగాణ ప్రజలకోసం దేశంలో ఎక్కడ అమలు చేయనటువంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమపథకాల్లో ప్రతిఇంటికి, గడుపగడుప చేరుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త నడుం బిగించాలన్నారు. పార్టీ భలోపేతాని కృషిచేసేవారిని పార్టీ గుర్తిస్తుందని, రాబోవు రోజుల్లో ఎన్నికలు సమీపిస్తుందున్న ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జిల్లా,మండల రైతు కోర్డీనేటర్‌లు భూక్య బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్‌యాదవ్,శ్రీరామగిరి, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్లు గుండా వెంకన్న, పొనుగోటి దేవేందర్‌రావు, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వివిద గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పేపర్ లీకేజ్ ప్రభుత్వ వైఫల్యమే

నెల్లికుదురు, మార్చి 16, ప్రభాతవార్త



ఇటీవల టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌జీ విషయంలో తెలంగాణ ప్రభుత్వమే పూర్తి బాద్యత వహించాలని నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్, కాంగ్రేస్ పార్టీ యువనాయకులు భూక్య బాలాజీ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....ప్రభుత్వ ఉగ్యోగాల కోసం యువత పుస్తకాలతో కుస్తీపడుతూ, ఓపూట తిని, తినక ఆహోరాత్రుల్లు చదువుకుని పరీక్షలు రాస్తుంటే ప్రభుత్వం మాత్రం యువత గురించి పట్టించుకోకుండా, ఇలా పేపర్ లీకేజీలను ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేసిన ఉద్యోగాల నోటిఫికేషన్ ఏది ఇంతవరకు విజయవంతం కాలేదన్నారు. ఒకవేళ ఎదన్న ఓ నోటిఫికేషన్ విజయవంతం ఐనా ప్రభుత్వమే ఎవ్వరో ఒకరిచే కోర్టుల్లో కేసులు వేయించి ఆగిపోయేలా చేస్తూ, యువత భవిష్యత్‌తో చలగాటం ఆడుతుందన్నారు.ప్రభుత్వానికి పాలనలో పట్టు ఉంటే పేపర్ ఏలా లీకౌతుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ యువత భవిష్యత్‌తో చలగాటం ఆడకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పేపర్ లీకేజీకి కారుకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కళాకారుడి ఇంట్లో విషాదం

## చిన్నారుని మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నెల్లికుదురు( ఇనుగుర్తి), మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు దర్శనం యుగేందర్ చిన్న కుమారడు యశ్విన్ (04) తీవ్రశ్వాశకోసం సంబంద వ్యాదితో బాదపడుతూ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతిచెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మృతదేహన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళ్ళర్పించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర కళాకారుడు గిద్దె రాంనర్సయ్య, మానుకోట ప్రసాద్, స్థానిక కళాకారులు, గ్రామ సర్పంచ్ చీకటి ప్రవీణ్, ఎంపిటీసి కదిరే జగన్, శ్రీరామగిరి సహకార సంఘం చైర్మెన్ గుండా వెంకన్న, దర్శనం బిక్షపతి,రవి తదితరులు పాల్గొన్నారు.



## కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి

దంతాలపల్లి,మార్చి16,ప్రభాతవార్త



భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా పండుగను జరుపుకోవాలని సోసైటిబ్యాంక్ చైర్మన్ సంపెట రాముగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని దాట్ల గ్రామంలో ఈ నెల 19న దళితుల కులదేవత అయిన సవార్‌లచ్చమ్మ పండుగ వేడుకలకు ఆర్ధికసహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీమాన్

తొర్రూరు రూరల్,మార్చి 16, ప్రభాతవార్త



తొర్రూరు పట్టణానికి చెందిన పూసల శ్రీమాన్ పాలకుర్తి నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నిక తన బాధ్యతను మరింత పెంచిందని పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.

## మన ఊరు - మన బడి పనుల పరిశీలన

నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలో కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులను గురువారం ఎంఈవో సలీం షరీఫ్ పరిశీలించారు. సిరిపురం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలన్నారు. పనులు పూర్తి కాగానే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శౌరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధగా వహించాలి

తొర్రూరు రూరల్,మార్చి 16, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలకు చెందిన గర్భిణీ,బాలింత,ఇతర మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి, ఐసిడిఎస్ ఏసిడి పిఓ ఇందిరమ్మ కోరారు. గురువారం మండలంలోని గుర్తూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మహిళ, చిన్నపిల్లలు, అన్నివర్గాల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పండ్లు, కొడిగుడ్లు,పప్పుదినుసులు పోషకాహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం వెయింగ్‌మిషన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గౌసియా, ఎంపిటిసి మాధవిరమేష్‌గౌడ్, పంచాయతీకర్యాదర్శి నరేష్, చైల్డ్‌వెల్ఫేర్ ప్రతినిధి వెంకటేశ్, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

కోదాడ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త

అనంతగిరి మండలంలో ఈ నెల 18 నుండి 29వ తేదీ వరకు దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు కోదాడ ఆర్‌టిసి డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. 18న గోల్‌తండా, 19న ఖానాపురం, 21న వాయిలసింగారం, 23న గోండ్రియాల, 24న శాంతినగర్, 25న లక్కవరం, 27న చిమిర్యాల, 28న కొత్తగూడెం, 29న తెల్లబెల్లి తండా, వసంతాపురం గ్రామాల్లో కోదాడ ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన దివ్యాంగులు సదరం, ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులతో పాటు పాస్‌ఫోటోలతో శిబిరాలకు వచ్చి బస్‌పాస్‌లను పొందాలన్నారు.

## మున్సిపల్ కార్మికులకు క్రీడా పోటీలు

కోదాడ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛభారత్ మిషన్ ఆదేశాల మేరకు కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీలోని మహిళా పారిశుద్య కార్మికులకు పలు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, లంకెల నిరంజన్‌రెడ్డి, వంటిపులి శ్రీను, ఈఈ భవాని, పారా వీరయ్య, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిబిరాల నిర్వహణకు సహకరించాలి

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

గ్రామాలలో రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమం కింద నిర్వహిస్తున్న శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల సభ్యులు సహకరించాలని మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారి యమున కోరారు. అయోధ్యాపురం పిహెచ్‌సిలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాల వివరాలను గురువారం ఆమె వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ పిహెచ్‌సి పరిధిలోని 20 గ్రామ పంచాయతి పరిధిల్లో కంటి వెలుగు శిబిరాలు పూర్తి చేయడం జరిగిందని, వీటిలో 15129 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించగా 1256 మందికి అక్కడికక్కడే రీడింగ్ గ్లాసులు అందజేసినట్లు తెలిపారు. రెఫరల్ కంటి అద్దాల కోసం 768 మంది పేర్లు పంపించగా ఇందులో ఇప్పటి వరకు 314 మందికి అద్దాలు పంపించారని వాటిని సదరు వ్యక్తులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ఈ పిహెచ్‌సి పరిధిలో 9 గ్రామాల్లో మాత్రమే శిబిరాలు నిర్వహించాల్సి ఉందని, వాటిలో ఈనెల 17న మట్టెవాడ, సీతానాగారం గ్రామ పంచాయతీల పరిధిలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతిరోజు 300 మంది హాజరై కంటి పరీక్షలు



చేయించుకోవాలని, ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు మట్టెవాడ, సీతానాగారం గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, డ్వాక్రా సంఘాల మహిళలు, ఇతర ప్రజా ప్రతి నిధులు పూర్తి స్థాయిలో తమ సహాయసహకారాలు అందించాలని వైద్యాధికారి యమున విజ్ఞప్తి చేసారు.

# మర్రిమిట్టలో బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన, ఆంజనేయస్వామి శిలావిగ్రహ ప్రతిష్టాపన వేడుకలను గురువారం ఘనంగా ప్రారంభించారు. గూడూరు మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో (నర్సంపేట వైపు)జాతీయ రహదారిపై ఉన్న మర్రిమిట్ట గ్రామంలో కొత్తగా బొడ్రాయి (గ్రామదేవత) విగ్రహంతో పాటు ఆంజనేయ స్వామి శిలావిగ్రహాన్ని ఈనెల 18న ప్రతినిష్టించేందుకు ముహూర్తం ఖరారు చేసారు. ఈ క్రమంలో ప్రతిష్టాపన ఉత్సవాలను గురువారం నుండి ప్రారంభించారు. దీంతో గ్రామంలో ఆద్యాత్మిక సందడి నెలకొంది.



గ్రామంలోని ప్రధాన రహదారి పొడవునా రంగురంగుల విద్యుత్‌దీపాలతో వివిధ దేవతా మూర్తుల ఆక్రుతులు ఆ మార్గంలో వెళ్లే వారిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఉత్సవాల ప్రారంభం రోజైన గురువారం అర్చకులు గుండోజు నాగార్జునాచార్యులు, పర్వతోజు నరేష్‌శాస్త్రిల ఆధ్వర్యంలో వివిధ రకాల పూజలు, హోమాలు, తోరణధారణ కార్యక్రమాలను వేదమంత్రాల పఠనం మధ్య ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 17న తిరిగి ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రతిష్ట చేసే దేవతా మూర్తులకు పంచామృత అభిషేకాలు, గ్రామ ఊరేగింపు, వివిధ రకాల ఆవాసాల ప్రక్రియ నిర్వహించనున్నారు. ప్రత్యేకించి శుక్రవారం కావడం వల్ల అష్టలక్ష్మి కుంకుమార్చనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 18న అర్చకులు నిర్ణయించిన ముహూర్తానికి బొడ్రాయి, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ఈవేడుకల్లో గ్రామస్తులందరూ సామూహికంగా పాల్గొనడంతో ఊరంతా పండుగ వాతావరణం అలుముకుంది.

## బైండోవర్ ఉల్లంఘన కేసులో జరిమానా

కేసముద్రం, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని గిర్నితండాలో గతంలో నాటు సారాయి, నల్లబెల్లం విక్రయాల కేసుల్లో ముద్దాయిగా ఉన్న బానోతు కృష్ణ తనపై ఉన్న బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు కేసముద్రం తహసిల్దార్ ఫరిదొద్దీన్ రూ.1లక్ష జరిమానా విధించినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. గతంలో ఉన్న కేసులకు సంబంధించి కృష్ణను గత సంవత్సరం మే 5న కేసముద్రం తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని, అయినా దీనిని ఉల్లంఘించి జనవరి 18న కృష్ణ నల్లబెల్లం, నాటుసారాయి రవాణా చేస్తూ పట్టుబడడంతో ఉల్లంఘన నియమాల క్రింద తిరిగి అతనిని తహసిల్దార్ ముందు ప్రవేశపెట్టగా జరిమానా విధించడంతో అట్టి మొత్తాన్ని ప్రభుత్వానికి ఛలానాద్వారా చెల్లించినట్లు తెలిపారు. జరిమానా కట్టిన చలానాను తమ కార్యాలయంలో గురువారం అందజేసినట్లు తెలిపారు.

## జాతీయ స్కాలర్‌షిప్ విద్యార్ధికి సన్మానం

కేసముద్రం, మార్చి 16, ప్రభాతవార్త



ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన మండలంలోని కోమటిపల్లి హైస్కూల్ విద్యార్థి పోలెపాక చరణ్‌ను ఆ గ్రామ సర్పంచ్‌తో పాటు ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఘనంగా సన్మానించారు. ఈమేరకు గురువారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ నీలం యాకయ్య, ఎస్ఎంసి చైర్మన్ మేకల ఉమ, వైస్‌చైర్మన్ అల్లి వెంకన్నలు విద్యార్థి ప్రవీణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. తమ గ్రామ పాఠశాలకు చెందిన విద్యార్థి తన ప్రతిభతో జాతీయ స్కాలర్‌షిప్‌ను సాధించుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థి ప్రవీణ్‌ను ఆ దిశగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా వారు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రుక్మొద్దీన్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు వెయింగ్ మిషన్ల అందజేత

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని మచ్చర్ల గ్రామ పంచాయతి పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ బహుకరించారు. అంన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు సహకరించాలని అధికారులు చేసిన వినతి మేరకు స్పందించిన హుసేన్‌నాయక్ మచ్చర్లకు రెండు, రేగడితండా, పాతమచ్చర్ల కేంద్రాలకు ఒక్కొక్కటి చొప్పున వెయింగ్ మిషన్లు ఖరీదు చేసి ఇచ్చారు. కాగా వీటిని గురువారం ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబుతో పాటు పలువురు ఆ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో మెరెడ్డి సురేందర్, మేరుగు మల్లయ్య, రాసమల్ల వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లేష్, చుంచ బాలయ్య, సర్పంచ్ మణిచందన, సూపర్‌వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణాన్ని పరిశీలించిన డిజిఎం

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త



గూడూరు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గిడ్డంగి నిర్మాణ పనులను వరంగల్ డిసిసిబి డిజిఎం కురువానాయక్ గురువారం పరిశీలించారు. గూడూరు–కేసముద్రం రహదారిపై పట్టణ సమీపంలో రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ గోదాం నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి. పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని డిజిఎం ఈ సందర్భంగా కోరారు. గూడూరు డిసిసిబి పరిధిలోని మదనాపురం గ్రామంలో ఇటీవల లోన్ రికవరీ సందర్భంగా డిసిసిబి అధికారులు చేపట్టిన చర్య వివాదాస్పదం అయిన నేపథ్యంలో దీనిపై ఆరా తీసే క్రమంలో డిజిఎం తొలుత గూడూరు డిసిసిబి బ్రాంచ్‌ను సందర్శించి ఆ తర్వాత గిడ్డంగి నిర్మాణ పనులను పరిశీలించినట్లు తెలిసింది.




## శతాధిక వృద్ధురాలు మృతి

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని రాజనపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు సూడి రంగమ్మ (113) గురువారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం రంగమ్మ 1910 సంవత్సరంలో జన్మించింది. నూరు వసంతాలు పూర్తి చేసుకున్న తర్వాత కుటుంబ సభ్యులు శతవత్సర వేడుకను కూడా అప్పట్లో ఘనంగా నిర్వహించారు. రంగమ్మ రాజనపల్లి గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ సంజీవరెడ్డి తల్లి. ఈమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుర్లు సంతానం. ఇంతకాలం ఆరోగ్యకర జీవితం గడిపి నాలుగు తరాలు చూసిన రంగమ్మ గురువారం తుదిశ్వాస విడవడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన తహసిల్దార్



గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

గూడూరులోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయాన్ని తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పత్రికలను పరిశీలించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అవసరమైన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ నరేష్‌గౌడ్ నుండి తహసిల్దార్ శాశ్వత గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకున్నారు. కాగా ప్రస్తుతం గ్రంథాలయం అద్దెగదిలో అరకొర సౌకర్యాల మధ్య నిర్వహిస్తున్నందున శాశ్వత భవన నిర్మాణం కొరకు మండల కేంద్రంలో స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని లైబ్రేరియన్ ఈ సందర్భంగా తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేసారు.

## ఓటమి భయంతోనే అభివృద్ధి జపం

ఏటూర్‌నాగారం, మార్చి 16, ప్రభాతవార్త:



ఓటమి భయంతోనే ములుగు ఎమ్మెల్యే సీతక్క అభివృద్ధి చేస్తామని జపం చేయడం తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ జాడి రామరాజునేత అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం అధ్యతన గురవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రామరాజు నేత హాజరై మాట్లాడుతూ 2018సంవత్సరం ఎమ్మెల్యేగా సీతక్క గెలిచిన నాటి నుంచి నేటి వరకు నాలుగు సంవత్సరాల నాలుగు నెలలో ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ఏదైనా ఒక గ్రామంలోనైనా పిడికెడు మట్టి పోసిన దాఖలాల్లేవని అభివృద్ధి దిశగా దృష్టి సారించడం లేదని విమర్శించారు. ఏటూర్‌నాగారంలో బస్ డిపో గురించి ఆర్టీసీ ఎండిని కలవడం చూస్తుంటే ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు.ఇప్పటికైనా ఆదివాసీ గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఏటూర్‌నాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేందుకు మరియు బస్ డిపో ఏర్పాటుకు అలాగే రాజుపేట,ఆలుబాక, పేరూరులను మండలాలుగా ఏర్పాటు చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిషాన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు చందా జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కర్నె సంపత్, బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు వినుకొల్ల చక్రవర్తి, శక్తి కేంద్రాల ఇంచార్జిలు సూర్య ప్రకాష్, వావిలాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఎంతో కీలకం

భవిష్యత్తుకు 10వ తరగతి పునాది వంటిది

వార్శిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఉత్తమ ఫలితాలకు ఉపాధ్యాయులు కృషిచేయాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :** విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఎంతో కీలకమని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అనా న్నరు. 10 వ తరగతి విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఏప్రిల్ 3 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు వార్శిక పరీక్షలు జరుగున్నాయి. ఈ పరీక్షలకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి మొత్తం 3170 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో 1505 మంది బాలికలు, 1665 మంది బాలురు హాజరుకానున్నారు. ఇందులో జిల్లా పరిషత్ విద్యార్థులు 864, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 26 మంది, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 596 మంది, కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినీలు 232 మంది, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ విద్యార్థులు 287 మంది, అన్ని రకాల గురుకులాల పాఠశాలల నుండి 677 మంది, ప్రైవేటు పాఠశాలల నుండి 488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపాలని ఆయన కోరారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలంటే భయం అనే విషయం మరిచి, శ్రద్ధగా, పట్టుదలతో చదివితే ఎటువంటి కష్టం లేకుండా మెరుగైన ఫలితం వస్తుందని తెలిపారు. కష్టపడితే బాగుండేదని అనే ఆలోచన రావద్దని, ఇప్పుడు కష్టపడితే ఆ లోచన రాదని, కష్టంగా కాకుండా మనస్ఫూర్తిగా ఇష్టంగా చదివి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మనం ఏం కావాలనే విషయం ఇప్పటి నుండి 10 సంవత్సరాలు నిర్ణయిస్తాయని, ఈ కాలంలో పట్టుదలతో కష్టపడి చదవాలని, గ్రాండ్ టెస్టులు, స్టడీ అవర్స్ కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### ఉత్తమ ఫలితాలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి...

పదవ తరగతి వార్శిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. పదవ తరగతి పాఠశాల సెంటర్లో అన్ని రకాల వసతులు, పరీక్ష ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు తీసుకునే ఆహారం కూరగాయలను ఎప్పటికప్పుడు కడిగి వండాలపి. వంట సామాగ్రి నాణ్యతగా ఉండే విధంగా ఎంపిక చేసుకొని నాణ్యమైన ఆహారం అందించాలని వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదవగలరని, పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

### 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లుకు ప్రణాళిక...

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు నిరాటకంగా నిర్వహించుటకుగాను 21 పరీక్షా కేంద్రాలను, 21 మంది చీఫ్ సూపరిండెంట్‌లు, 21 డిపార్టమెంటల్ ఆఫీసర్లు, ఒక అడిషనల్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటుతో పాటు ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరచుటకు గాను రెండు రూట్ ఆఫీసర్ బృందాలు ఏర్పాటు, పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరా ఏర్పాటు, ఇప్పటికే పరీక్షల ఏర్పాటు నిమిత్తం జిల్లాలోని వివిధ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులతో సమీక్షా జరుపుతామని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో మెడికల్ విభాగం వారు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్...

పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలు ఉన్నటవంటి రూట్ లలో వీలైనన్ని ఎక్కువ బస్సులు పరీక్షల సమయంలో నడపవలసిందిగా ఆర్టీసీ డిపార్ ట్మెంట్ వారిని ఆదేశించనున్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ ఆటంకం లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ వారు తగు ఏర్పాట్లు చేయనున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు చల్లటి మంచి నీరు కుండలలో ఏర్పాటు చేయవలందింగా, గాలి వెలుతురు సరగా ఉండేటట్లుగా, బెంచీలు సరిపడా ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మంటల్ ఆఫీసర్లకు, సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు సూచించనున్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పైన పేర్కొన్న విధంగా చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

## ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఆయిల్‌ఫామ్ పంటలు సాగు చేసి రైతులు లాభాలు ఆర్జించాలని జిల్లా కలెక్టర్ గురువారం తరిగొప్పుల మండలకేంద్రంలో అన్నారు. ఆయిల్‌ఫామ్‌సాగుచేసిన రైతు మధుసూదన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ ఫామ్ పంటల సాగు అధిక లాభాలను చేకూరుస్తుందని మన దేశంతోపాటు ఇతర దేశాలలో మంచి డిమాండ్ ఉందని ఆయన అన్నారు. జనగామ జిల్లా ఆయిల్‌ఫామ్‌కు అనుకూలమైన ప్రదేశం అని ఈ పంటల సాగువల్ల ఎంతో ప్రయోజనం ఉందన్నారు. మన జిల్లా నాలుగు ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 3వేల ఒక్క ఎకరం సాగుచేసి రాష్ట్రంలో మన జిల్లా 75శాతం లక్ష్యం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ పంట సాగు చేయుటకు రైతులకు అనేక సౌకర్యాలు, సబినసడీలు కల్పిస్తు ప్రోత్సహిస్తుందన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్‌ను సాగు చేయాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వచ్చిన సబ్సిడీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోతారం గ్రామంలో జరుగుతున్న కంటివెలుగు క్యాంపును తనిఖీచేశారు. ఈసందర్భంగా వైద్యపరీక్షలకు వచ్చే వారితో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలపరిధిలో ఇంకా వైద్యపరీక్షలకు హాజరుకాని వారిని గుర్తించి వైద్యపరీక్షలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆశ, ఏఎన్ఎం సంబంధిత వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఉద్యానవన శాఖ అధికారిణి కెఆర్.లత, జిల్లా వైద్య రోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్, రైతు మధుసూదన్‌రెడ్డి, రవికాంత్, శశిగౌడ్ పాల్గొన్నారు.

## సమస్యలను లేవనెత్తుతున్న సర్పంచ్ రాజారాం

రసబసగా సర్వ సభ్య సమావేశం ... అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం ... బిల్లులు విడుదల కాకుంటే అడుక్కు తినాల్సిందే అంటున్న ప్రజాప్రతినిధులు



**నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ఊడ్గుల సునీత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన గురువారం రసబసగా కొనసాగింది. ఎక్కువ మంది ఆయా శాఖాధికారులు గైర్హాజరు కావడంతో వారిపై గతంలో గైర్హాజరైన చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వ సభ్యులు, సర్పంచ్‌లు ఎంపిడివో విజయ్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆయా శాఖల వారిగా అధికారులు ప్రగతి నివేదిక వినిపించగా కొంత మంది సర్వసభ్యులు, సర్పంచ్‌లు గత సంవత్సర కాలంగా చేసిన పనులకు బిల్లులు విడుదల కాకపోవడంతో పాటు మరికొన్ని అభివృద్ధి పనులు చేయడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఇలా ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోయినట్లయితే సర్పంచ్‌లు అడుక్కు తినే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ సభ దృష్టికి తీసుకొచ్చారు. మరో పక్క సంబందిత పంచాయతీ సిబ్బంది అయిన మల్టీ పర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని దీంతో ప్రజాప్రతినిధులు గ్రామాలల్లో తిరగలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల పాలై రోడ్డున పడుతున్నామని స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, రంగాపురం సర్పంచ్ చీకటి ప్రకాష్‌తో పాటు మరికొంత మంది సర్పంచ్‌లు, మేడపల్లి ఎంపిటిసి అంజలి మోహన్, సబ దృష్టికి తీసుకెళ్లడంతో సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక జడ్పిటిసి, జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి కలుగజేసుకొని ఈ సమస్యల పరిష్కారం కొరకు సంబందిత శాఖ అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తానని పేర్కొనడంతో సర్వ సభ్యులు శాంతించారు. మండల సర్వతో ము:ఖాభివృద్ధికి ప్రజల సహకారంతో అభివృద్ధి చేయాల్సిన పని మన అందరిపై ఉందని దీని కోసం రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో అభివృద్ధికి పాటుపడుతామని ఆమె కోరారు. గత రెండు మూడు సర్వ సభ్య సమావేశాలకు హాజరు కాని అధికారులపై ఎంపిడివో సంబందిత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయకపోవడంతో పాటు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పిటిసి జడ్పిటిసి వెంటనే వారిపై చర్యలు చేపట్టే విధంగా నివేదికలు తయారు చేయాలని ఎంపిడివోను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటు చేస్తే కొంత మంది గుత్తేదారుల నిర్లక్ష్యంతో ఈ పథకం నిర్వీర్యమై పోయిందని దీంతో ప్రజలకు భగీరథ నీరు రాకపోవడంపై సభ దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకెళ్లడంతో దీనిపై సంబందిత ఉన్నతాధికారులకు ఎక్కడెక్కడ మిషన్ భగీరథ సమస్య ఉందో తెలియజేసి పరిష్కరిస్తామని పెద్ది స్వప్న పేర్కొన్నారు. మొత్తానికి మండల సర్వ సభ్య సమావేశం రసబసగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, తహసీల్దార్ దూలం మంజుల, ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయ పనులు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, మార్చి16, ప్రభాతవార్త:** నూతనంగా చేపట్టిన కలెక్టర్ క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతం చేయాలని జల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం ఐడిఒసి ప్రాంగాణం వెనుక నిర్మిస్తున్న క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్.అండ్.బి అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ.8కోట్లతో చేపట్టిన కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వెంట రోడ్డుభవనాల అధికారులు తానేశ్వర్, డిఈ రాజేందర్ ఉన్నారు.

## మోడల్ వైకుంఠధామం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయండి

క్షేత్ర స్థాయిలో పర్యటించిన జిల్లాల కలెక్టర్లు

**ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్**

గ్రేటర్ మహానగరంలో నిర్మాణం అవుతున్న మోడల్ వైకుంఠ ధామం ప్రారంభోత్సవానికి త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్,పి.ప్రావీణ్యలు అధికారులను ఆదేశించారు.బల్దియా పరిధి 57వ డివిజన్ వాజ్‌పాయ్ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మోడల్ వైకుంఠ ధామం పనులను గురువారం ఇరు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ఫినిషింగ్ పనులతో పాటు గ్రీనరీ పనులను,సి.సి.కెమెరాల ఏర్పాటు, సౌండ్ సిస్టమ్



ఏర్పాట్లు సంబంధిత పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.సీ్స కృష్ణారావు, సి.హెచ్.ఓ శ్రీనివాస్ రావు, ఈ.ఈ.లు



రాజయ్య, సంజయ్, డి.ఈ.రవికుమార్, ఏ.ఈ హరికుమార్, బల్దియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.